PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడపట్టణ మాత్రం (ఆదివారపుసంచికతోనూ)

	పేపెంటుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సరం చందా	64·50	73·00
అర్ధ సంవత్సరం	32·25	36·50
3 నెలల చందా	16·50	18·25
నెల చందా	5·50	6·25

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ప్రతి శుక్రవారం ఆంధ్రసచిత్ర వారపత్రిక తప్పక చదవండి
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.

ఉదయం *** విజయవాడ బుధవారం 25-10-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 199, 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్‌డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

303777

ఆంధ్రులకు ఏ అన్యాయం జరుగకుండా ముల్కీ నిబంధనలు అమలు

విద్యార్థి నాయకులతో చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి హామీ

ప్రధాని ఢిల్లీ గానే తుది పరిష్కారం కుదిరే సూచన: 10 రోజులు ఓపికపట్టండని విజ్ఞప్తి

"కరెంటు కొరత వల్ల మనం కరెంటు పొదుపు చెయ్యాలి. అందుచేత నేను ఈ సభలో 'మైకు' ఉపయోగించడంలేదు"

(స్వకీయ విలేఖరి) ఏలూరు, అక్టోబర్ 24:

"ఆంధ్ర ప్రజలకు, యువకులకు అన్యాయం జరిగేరీతిగా ముల్కీ నిబంధనలు అమలు జరపబడవు. చట్టబద్ధమైన పరిశీలన అనంతరం ముల్కీ నిబంధనలు అమలు జరపడంలో ఆంధ్రులకు అన్యాయం జరిగే అవకాశాలు ఉంటే తగువిధమైన మార్పులుచేసి, రాష్ట్ర సమైక్యత ప్రాతిపదికగా ఉభయ ప్రాంతాలకు న్యాయం చేకూర్చబడుతుంది" అని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నే డిక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల విద్యార్థి నాయకులతో చర్చల అనంతరం విద్యార్థుల నుద్దేశించి హామీ ఇచ్చారు.

విద్యార్థులతో చర్చల అనంతరం ముఖ్యమంత్రి వెళ్లిపోతూండగా సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు చొరవ తీసుకుని అక్కడ గుమికూడిన వందలాది విద్యార్థులను నిరుత్సాహ పరచవద్దని నచ్చ చెప్పిన మీదట ముఖ్యమంత్రి విద్యార్థులనుద్దేశించి మాట్లాడటానికి సమ్మతించి పై విధంగా హామీ ఇచ్చారు.

"రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ న్యాయశాస్త్రజ్ఞులు ముల్కీ నిబంధనల అమలు విషయమై పరిశీలన జరుపుతున్నారు. కొంత వ్యవధి పడుతుంది. 8, 10 రోజుల పాటు అంటే తుది నిర్ణయం గైకొనబడే వరకూ వోపికపట్టడం ద్వారా ఈసమస్యపరిష్కారంలో ప్రధానమంత్రితోనూ, వాతోనుసహకరించండి. నేనుమిమ్మల్నిఅడిగేదిఒక్కటే. ప్రధానమంత్రి 29వ ఢిల్లీ వస్తున్నారు. వారితో సంప్రదింపుల అనంతరం తుది నిర్ణయం గైకొనబడే వరకూ వోపికపట్టడం ద్వారా ఈసమస్యపరిష్కారంలో ప్రధానమంత్రితోనూ, వాతోనుసహకరించండి. నేనుమిమ్మల్నిఅడిగేదొక్కటే. ప్రధానమంత్రి 29వ ఢిల్లీ వస్తున్నారు. వారితో సంప్రదింపుల అనంతరం తుది నిర్ణయం గైకొనబడే వరకూ వోపికపట్టండి. ద్వారా ఈసమస్యపరిష్కారంలో ప్రధానమంత్రితోనూ, వాతోనుసహకరించండి. నేనుమిమ్మల్నిఅడిగేదిఒ

హోమియోపతి రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టరుగా రిజిస్ట్రేషన్ కొరకు వారు భూకు వెంటనే వ్రాయండి. Board of Homeopathic practitioners, Punjab, Fazilka, (Punjab)

ఉత్తర క్రియలు

13—10—72వతేది శ్రీ డి. ఆంజనేయులు నాయుడు ఎం. ఎల్. ఎ. పై కంకవదని నలంకరించిరి. తేది 25—10—72 బుధవారము ఉదయం 9 గంటలకు చిత్తూరులో ఉత్తర క్రియలన్ను, శుభ స్వీకరణము జరుగును. ఇట్లు,

శ్రీమతి ధనలోటమ్మ—భార్య
డి. ప్రకాష్ డి. లోకేశ్
డి. రఘుపతి డి. మాధవ్
డి. హరి —కుమారులు

హిందూ ధర్మ ప్రతిష్ఠానము

తిరుమల

హిందూధర్మప్రతిష్ఠాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులుగా 6 ఉద్యోగములకు వెలకు రు. 100 వంతున గౌరవ వేతనముపై ఈ క్రింది అర్హతలు గల వారి నుండి దరఖాస్తులను హిందూధర్మప్రతిష్ఠానము, తిరుమలచే కోరబడుచున్నవి.

1. అభ్యర్థి హిందువు అయివుండి తెలుగు ఇంగ్లీషులలో వ్యవహార జ్ఞానము కలిగియుండవలెను. మరియు ఈ రెండు భాషలు వ్రాయవు అదువను తెలిసి యుండవలెను.
2. 40 సంవత్సరములకు మించి వయసు వుండవలెను.
3. వేదములయెడను, దేవాలయ ప్రార్థనలయందు, సనాతన వైదిక ధర్మమునందు విశ్వాసము, గౌరవము కలిగియుండి, తన సాంప్రదాయాను సారముగా దైనందిన అనుష్ఠానాది కర్మలు నిర్వహిస్తూ, శిఖను (పిలకను) కలిగియుండి, సాంప్రదాయమైన వేషభూషణము, వ్యక్తి గతమైన యితర క్రమశిక్షణము హిందూ ధర్మానుసారము కలిగియుండవలెను.

అను భాషీలలోనూ వాగ్గంటిని చిత్తూరు, అనంతపుర, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాలకు, జిల్లా కొకటి చొప్పున కేటాయించబడినవి. ఈ ఉద్యోగములు తాత్కాలికమైనవి. ఒక సంవత్సరము ప్రొబేషను తర్వాత కన్ఫర్మేషను జేయబడును.

దరఖాస్తులను సెక్రటరి, హిందూధర్మ ప్రతిష్ఠానము, తిరుమల, చిత్తూరుజిల్లా (ఆం.ప్ర.) అను చిరునామాకు 30-11-72 తేదీలోపు అందునట్లు పంపవలెను.

సెక్రటరీ,
హిందూ ధర్మ ప్రతిష్ఠానము,
తిరుమల.

పోలీసు పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు శ్రీచందువెంకన్న, కుక్ అజంతా హోటల్, బోధన్ పోస్టు (నిజామాబాద్ జిల్లా) వారి జీవితము పై మాచే జారీచేయబడిన నెం. 12780449రు పాలసీ పోయినట్లు నోటీసు వచ్చినందున ఈ తేదీనుండి ఒకనెలలోగా మాకు ఎట్టిఅక్షేపణ రానిచో డూప్లికేటు పాలసీ జారీచేయగలము.

హైదరాబాద్ (సం) ఆర్. నారాయణన్,
24.10.72. డివిజనల్ మేనేజరు.

కావలెను

విశాఖపట్నం—గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో రికగ్నైజ్డ్ — ఇంగ్లీషు మీడియం పాటశాలలో పని చేయుటకు ట్రేయినింగు పొందిన పట్టభద్రులైన ఉపాధ్యాయుల నుండి తే. 7—11—72దీ దరఖాస్తులు కోరబడుచున్నవి. లెఖలు, ఇంగ్లీషు, బోధనలనుభవము కల్గియుండవలయును. ఒక స్త్రీ పి. టి. ఐ. కూడా కావలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు వారిఖర్చులపై హాజరుకావలయు.

కె. జీవానందం, ప్రిన్సిపాల్,
బేతెల్ క్వార్టెంట్ హైస్కూలు.
ఆనకాపల్లి, తేది 20—10—72

అచంట గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

అచంట గ్రామపంచాయితీకి 1972—73 సంవత్సరంనకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు 30—10—72 తేదీ సోమవారం సాయంత్రం 4.00 గంటల వరకు అచంట గ్రామ పంచాయితీ కార్యనిర్వాహక అధికారిచే సీలు వేసిన టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు రు. 50 లు డిపాజిట్టు చెల్లించవలయును. టెండరు వివరములు, షరతులు పంచాయితీ ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవలయును.

(సం.) జి. శేషగిరిరావు బి ఏ,
కార్యనిర్వాహక అధికారి,
అచంట. తేది. 23—10—72

తెల్లవెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా "జస్ట్ రంజన్" ఆయుర్వేదిక్ హెన్ ఓల్డ్ ఆయిల్ తెల్లవెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవెంట్రుకలు నల్లనిగామార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధి పరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి ఉన్నారు. లాభంకొరకు డబ్బు పంపగలరు. ధర రు. 10/—

Prem Trading Co. (V.N.)
P.O. Katri Sarai (Gaya)

దక్షిణ మధ్య రైల్వే

డివిజనల్ ఇంజినీరువారి ఆఫీసు, డబ్లింగ్, ఏలూరు

టెండరు నోటీసు నెం. EE/11/1972 తేది. 18—10—72

ఏలూరు—తాడేపల్లిగూడెం మధ్య జంట రైలుమార్గం నిర్మాణము పందర్భముగా ఈ క్రింద తెలిపిన పనులకు డివిజనల్ ఇంజినీర్, డబ్లింగ్, దక్షిణ మధ్య రైల్వే, ఏలూరు వారు సీలువేసిన టెండర్లను 5—12—1972 సా. 3 గంటల వరకు కోరుతున్నారు.

క్రమసం.	పని పేరు	వనిసుమారు విలువ రు.	ధరావాత్తు రు.
1.	ఏలూరు—దెందులూరు స్టేషన్లమధ్య ట్రాక్ పొడవునా ఆమోదించిన రకమునకు నాణ్యత తగ్గకుండా, శుభ్రమైన, గట్టి, కోణాకృతిలోగల, మన్నికైన రాతికంకరను 40ఎం.ఎం మరియు 25 ఎం ఎం సైజులలో సరఫరా చేసి, ప్రోగులు పెట్టుట. దెందులూర్ డిపో వద్దకు సేకరించి సమంగా సర్దుట.	427000	10675
2.	దెందులూరు—భీమడోలు స్టేషన్ల మధ్య ట్రాకుపొడవునా కి.మీ. 498/8—9 నుండి కి.మీ.506/12—13 వరకు ఆమోదించిన రకమునకు నాణ్యత తగ్గకుండా, శుభ్రమైన గట్టి, కోణాకృతిలో గల, మన్నికైన రాతికంకరను 40 ఎం ఎం సైజులలో సరఫరా చేసి ప్రోగులు పెట్టుట.	345000	8625
3.	భీమడోలు—పూళ్ళ స్టేషన్ల మధ్య కి.మీ. 506/12—13 నుండి కి.మీ. 514/7—8 వరకు ట్రాకు పొడవునా మరియు భీమడోలు యార్డునందును ఆమోదించిన రకమునకు నాణ్యత తగ్గనటువంటి శుభ్రమైన, గట్టి, కోణాకృతిలో గల, మన్నికైన రాతికంకరను 40 ఎం ఎం, 25 ఎం ఎం సైజులో సరఫరా చేసి ప్రోగులు పెట్టుట.	316400	7910
4.	పూళ్ళ, ఉంగుటూరు స్టేషన్లమధ్య ట్రాకు పొడవునా ఆమోదించిన రకమునకు నాణ్యత తగ్గని, శుభ్రమైన, గట్టి, కోణాకృతిలోగల, మన్నికైన రాతికంకరను 40 ఎం ఎం, 25 ఎం ఎం సైజులలో సరఫరా చేసి, ప్రోగులు పెట్టుట. చేబ్రోలు డిపో వద్ద సేకరించి, సమంగా సర్దుట.	437200	10930
5.	ఉంగుటూరు—తాడేపల్లిగూడెం స్టేషన్ల మధ్య కి.మీ. 524/1 నుండి 534/6—7 వరకు ఆమోదించిన రకమునకు నాణ్యత తగ్గని, శుభ్రమైన, గట్టి కోణాకృతిలోగల, మన్నికైన రాతికంకరను, 40 ఎం.ఎం సైజులలో సరఫరా చేసి ప్రోగులు పెట్టుట.	390000	9750

ఈ క్రింది సంకేతపు ధరాని ఆఫీసు నుండి పొందిన నిర్ణీత ఫారములలో టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు ఫారము పెట్టు 1కి రు. 10 వంతున చెల్లించి స్వయంగా 4—12—1972 వరకు రు. 12 వంతున చెల్లించి పోస్టు ద్వారా 25—11—1972 వరకు పొంద వచ్చును. ఈ రుసుమును సీనియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, సోలాపూర్, హుబ్లి లేక విజయవాడ వర్కుకు లేక దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఏ స్టేషను మాస్టరు కైనను చెల్లించి రసీదును టెండరు ఫారముల కొరకు పంపు అభ్యర్థనకు జత పర్చవలెను. ఈ డబ్బు తిరిగి యివ్వబడదు.

ఈ ఆఫీసులో సరాసరి ఎట్టి రుసుములు స్వీకరించబడవు.

దరఖాస్తు, డబ్బును 5—12—1972 తేది మ. 1 గంటలోపు చెల్లించవలెను. టెండర్లు 5—12—1972 తేది సా. 3—30 గంటలకు తెరువబడును.

డివిజనల్ ఇంజినీర్,
డబ్లింగ్, ద. మ. రైల్వే, ఏలూరు.

pub 306/72 73

ఎం. టి. రాజు హెచ్చరిక

ప్రాంతీయ రక్షణలు శాశ్వతం చేస్తే రాష్ట్ర విచ్ఛిత్తి తప్పదు

న్యూఢిల్లీ, అక్టోబరు 24: ప్రాంతీయ ప్రయోజనాలను రక్షించే చట్టాలను, సంస్థలను శాశ్వతం చేసే చర్యల వలన రాష్ట్ర విచ్ఛిత్తి తప్పదని పార్లమెంటులో కాంగ్రెసు సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు నిన్న ఇచ్చట హెచ్చరించారు.

ఆయన నిన్న ఒక ప్రకటన జారీ చేస్తూ ఈ రక్షణలు ఒక అంగీకృత తేదీగా గా రద్దు కావాలని కూడా పేర్కొన్నారు.

ముల్కీ నిబంధనలు చెల్లుతాయని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన వ్యాఖ్యానిస్తూ, 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు ఆంధ్ర, తెలంగాణా వారుకుల మధ్య కుదిరిన పెద్ద మనుషుల ఒప్పందంలో ముల్కీ నిబంధనలు సబ్ —అర్డినేట్ సర్వీసులకు మటుకే వర్తింపజేయాలనీ, పైగా వీటికి 5 సంవత్సరాల కాలం వరకే వర్తింపచేయాలనీ నిర్ణయించిన విషయం గుర్తు చేశారు.

పెద్ద మనుషుల ఒప్పందంలో ఒక భాగాన్ని అమలు జరపడానికి ఉద్దేశించబడిన పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్టం చెల్లదని కోర్టు ఇప్పుడు తీర్పు చెప్పింది కాబట్టి, పార్లమెంటు ఈ చట్టం చెల్లుతుందని ఒక తీర్మానం ఆమోదించి, తదనుగుణంగా ముల్కీ నిబంధనలను సవరించవలసి ఉన్నదని కూడా శ్రీ రాజు పేర్కొన్నారు.

కేంద్ర హోంశాఖ అధికారులు కూడా రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 24: ముల్కీ నిబంధనలు చెల్లుతాయని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మూలంగా ఉత్పన్నమైన సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సాయపడేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సై. బి. చవాన్ అక్టోబర్ 25న హైదరాబాద్ వెడుతున్నారు. ఆయన అక్కడ రెండు రోజులపాటు ఉంటారు.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన కొందరు సీనియర్ అధికారులు కూడా ఆయన వెంట హైదరాబాద్ వెళ్లగల అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర సమైక్యతను దృష్టిలో పెట్టుకుని అందరితో సంప్రదించి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనవలసినదిగా కేంద్ర ప్రభుత్వం గత వారములో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు సలహా ఇచ్చింది.

అలాంటి పరిష్కారాన్ని అమలు జరపడంలో సకల సహాయం అందజేయగలమని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

అందరికీ తృప్తి కల్గించే పరిష్కారం

ముఖ్యమంత్రికి పలువురి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: రాష్ట్ర సమైక్యత పటిష్టం కావాలని, అందరికీ తృప్తి కలిగించే పరిష్కారం కావాలని తమతో మాట్లాడిన వారందరూ ముల్కీ నిబంధనల విషయంలో అభిప్రాయం ప్రకటించారని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న సాయంకాలం చెప్పారు.

ఇండో చైనాలో 1973 మార్చిలోగా

యుద్ధ విరమణ

సైగాన్, అక్టోబర్ 24: ఇండోచైనాలో 1973 మార్చిలోగా యుద్ధ విరమణ జరగగలదని, దక్షిణ వియత్నాం అధ్యక్షుడు థియూకాని, అమెరికా అధ్యక్షుని సలహాదారుడయిన డాక్టర్ కిసింగర్‌కు మధ్య జరిగిన చర్చల్లో పాల్గొన్నవారు చెప్పినట్లు తెలియవచ్చింది.

అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికలు (నవంబర్ 7న) జరిగేలోపుగా యుద్ధవిరమణ అసంభవమని ఆ వ్యక్తులు అన్నట్లు "టాస్ సాంగ్" దినపత్రిక నిన్న వెల్లడించింది.

అధ్యక్షుడు థియూ డాక్టర్ కిసింగర్‌లు ఈ క్రింది మూడు అంశాలపై ఒప్పందానికి వచ్చినట్లు అనధికారరీత్యా వార్తలందాయి: 1. దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి అధ్యక్షుడుథియూకాని మధ్య రాజకీయ సమాలోచనలు జరుగుతాయి. థియూ రాజీనామా కోసం కమ్యూనిస్టులు పట్టుబట్టరు. 2. సైగాన్ ప్రభుత్వం, కమ్యూనిస్టులు, తటస్థ వాదుల మొదలయినవారి ప్రతినిధులతో తాత్కాలిక ప్రభుత్వము ఏర్పాటుకు చర్చలు ఉద్దేశించబడతాయి. 3. ఇదంతా దశలవారీగా పెక్కు మాసాలపాటు జరుగుతుంది.

అయిష్టంగానే థియు ఒప్పుకోలు

తాను వ్యక్తిగతంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ త్వరలోనే యుద్ధవిరమణ జరగగలదని అధ్యక్షుడు థియూ తమకు చెప్పినట్లు పలువురు దక్షిణ వియత్నామీ రాజకీయ వేత్తలు సైగాన్‌లో అన్నారు.

శ్రీ థియూ కొద్ది రోజుల్లోనే జాతీయ శాసనసభలో ఒక ముఖ్యమయిన ప్రకటన చేయవలసి ఉన్నది. శ్రీ థియూ నిన్న ఉన్నత సైనిక, పౌర అధికారులను సమావేశపరచి చర్చలు జరిపారు. వియత్నాంలో శాంతి పథకాన్ని శ్రీ థియూ అయిష్టంతో ఒప్పుకున్నట్లు అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

డార్జిలింగ్‌లో ప్రధాని సభలకి అల్లరి; ప్రదర్శనలు, నినాదాలు

డార్జిలింగ్, అక్టోబరు 24: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్నటిపూట బ్రహ్మాండమైన మహాసభలో ప్రసంగించినప్పుడు ప్రేక్షకులలో ఒకవర్గం వారు నేపాలీభాషను రాజ్యాంగంలోని 8వ అధికరణలో చేర్చాలని కోరుతూ ప్రదర్శనలు జరిపి నినాదాలు చేశారు.

ప్రదర్శకులు అట్టలు పట్టుకుని స్త్రీలు కూర్చునే ప్రాంతంనుండి ముందుకు తోసుకు వచ్చి ప్రధాని ప్రసంగిస్తున్న వేదికపైకి వస్తున్నప్పుడు పోలీసులు బోక్యం చేసుకుని ప్రదర్శకులను అడ్డగించారు. ముందుకు వస్తున్న ప్రదర్శకులను చూసి వేదికపై వున్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే కోపంతో "బయటకు పొండి"అని అరిచారు.

తమ ప్రసంగం చివరన ప్రధాని జైహింద్ అని నినాదం చేయవలసిందిగా ప్రేక్షకులను కోరినప్పుడు అత్యధిక సంఖ్యలో సభికులు "జైహింద్"అని నినాదాలు చేశారు కాని ప్రదర్శనలు జరిపే వారు మాత్రం "నేపాలీ భాషను గుర్తించాలి"అనే కేకలు వేస్తూ ముందుకు తోసుకురాగా పోలీసులు వారిని వేదిక సమీపానికి పోకుండా నిలవరించారు.

భారత్‌లో శత్రువుల పన్నాగాలు

బహిరంగ సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ, భారత్‌లో సాగుతున్న ప్రగతి కృషిని వమ్ము చేయటానికై దేశపు శత్రువులు దేశంలో ఉద్రిక్త పరిస్థితిని నెలకొల్పటానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

డార్జిలింగ్‌లోని వార్ పాయింట్ గ్రౌండులో నిన్న యీ బహిరంగ సభ జరిగింది. సభను జిల్లా కాంగ్రెసు సంఘం ఏర్పాటు చేసింది

ప్రధాని ప్రసంగిస్తున్నంత సేపు ప్రదర్శకులు నేపాలీభాషను గుర్తించాలని నినాదాలు చేస్తూనే వున్నారు. అయితే ప్రధాని మటుకు నినాదాల విషయం పట్టించుకొనక తమ ప్రసంగాన్ని కొనసాగించారు.

ప్రదర్శకులు విడువకుండ చేస్తున్న నినాదాల మధ్య అవిడ తమ ప్రసంగం కొనసాగిస్తూ, యీ సమస్యపై ప్రజలు ఉద్రిక్తతతో వున్నారని, అయితే యిటువంటి ఉద్రిక్త భరితమైన ఆందోళన అప్పుడప్పుడు తప్పుదారులు పడుతుందనీ శ్రీమతి గాంధి అన్నారు.

మార్క్సిస్టుల ప్రోత్సాహం?

నినాదాలు యింకా కొనసాగుతుండగా ప్రధాని కోపంతో యీ ఆందోళనను మార్క్సిస్టు పార్టీయే ప్రోత్సహిస్తూ వుండాలని అ[illegible] ప్రేక్షకులు పెద పెట[illegible]

ప్రదర్శకుల అల్లర్లు

ప్రదర్శకులలో ఎక్కువమంది యువకులు. వీరు అల్లరులకు దిగి, పట్టణంలో అలంకరించిన స్వాగత తోరణాలను చింపివేశారు.

ఆ తరువాత ప్రదర్శకులు పెద్ద పూలతోరణంపుగా జిల్లా కాంగ్రెసు కార్యాలయానికి వెళ్లి అక్కడ పెద్ద ప్రదర్శన జరిపారు.

అల్లర్లకు కారకులైన వారిపై కఠిన చర్య: కరుణానిధి

తంది హెచ్చరిక

మద్రాసు, అక్టోబరు 24: రాష్ట్రములో శాంతి, సామరస్యాలకు భంగం కలిగించడానికి జరుగుతున్న ప్రయత్నాలవెనుక ఉన్నవారిపై కఠిన చర్య తీసుకోగలమని ఇదే వారికి తాను చెప్తున్న తుది హెచ్చరిక" అని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడు ప్రకటించారు.

శ్రీ కరుణానిధి విలేఖరులతో మాట్లాడుతూ డి. ఎం. కె. సాధారణ మండలి ఆమోదించిన తీర్మానాలను వివరించడానికి కొన్ని చోట్ల జరిగిన బహిరంగసభలలో అల్లర్లు సంభవించాయని, "అభిమానుల" మని చెప్పుకొంటున్నవారు, డి. ఎం. కె. తో ఎలాంటి సంబంధం లేనివారు, కొన్ని ప్రతిపక్షాలకు చెందినవారు ఈ అల్లర్లలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని ఆరోపించారు. ఈ అల్లర్ల వెనుక డి. ఎం. కె. నాయకుల హస్తం ఉన్నదన్న ఆరోపణలు అసంబద్ధమని ఆయన అన్నారు.

వెల్లూరు వద్ద బాష్పవాయువు

వెల్లూరు, అక్టోబరు 24: ఇక్కడకు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న మెల్విశారం వద్ద ఆర్ట్స్ కళాశాలలోని ఒక ప్రయివేట్ బస్సును తగులబెట్టిన విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు నిన్న మొదట లాఠీలను ఆ తరువాత బాష్పవాయువును ప్రయోగించారు. ఒక డి. ఎస్. పి., పది మంది కానిస్టేబుల్స్ విద్యార్థుల దవుర్జన్యాల వల్ల గాయపడ్డారు.

ఎం. జి. ఆర్. అనుకూలురయిన విద్యార్థులు ఈ పని చేసినట్లు చెప్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తికి నలుచోట్ల విస్తృతమైన నష్టాన్ని ప్రదర్శకులు కలుగజేశారు.

కేంద్రం జోక్యం: దీక్షిత్ ఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 24: డి. ఎం. కె. వ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకుంటున్నదన్న ఆరోపణను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఖండించారు.

ఎం జి ఆర్. పైదావా

మద్రాసు:— అన్నా డి. ఎం. కె. పార్టీ జెండాపై 'అన్నా' చిత్రాన్ని ఉపయోగించకుండ శిండజ్జన్ శ్వాలని మద్రాసులోని అరుణ్ అసిస్టెంట్ సిటీ సివిల్ న్యాయమూర్తి కోర్టులో ఒక డి. ఎం. కె. సభ్యుడు శ్రీ బి. రామ్‌మోహన్ దావా వేశారు. ఈ దరఖాస్తుపై ఎల్లుండి విచారణ జరుగుతుంది.

మైసూరులో ఉపఎన్నిక: సంస్థా కాంగ్రెస్ అభ్యర్థి విజయం

బెంగుళూరు, అక్టోబరు 24: మైసూరు శాసనసభకు సుగమంగల నియోజకవర్గం నుండి జరిగిన ఉప ఎన్నికలో సంస్థా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. టి. కృష్ణప్ప గెలుపొందారు.

ఆయన తమ ప్రత్యర్థి అయిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చిగారేగౌడను 6548 ఓట్ల తేడాతో ఓడించారు. వీరిరువురికి ముఖాముఖి పోటీ జరిగింది.

భారత్, పాక్ ప్రతినిధుల సమావేశం: స్వరన్‌సింగ్ సూచన

కరాచీ, అక్టోబరు 24: సిమ్లా ఒప్పందం తదనంతరం చర్యగా త్వరలో భారత్-పాకిస్తాన్ ప్రతినిధులు సమావేశం జరుపగలరనే ఆశాభావాన్ని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ వెలిబుచ్చారు.

'కరాచీ డైలీ' పత్రిక న్యూఢిల్లీ విలేఖరితో జరిపిన గోష్ఠిలో ఇరు దేశాల సైనిక దళాల ఉపసంహరణ జరిగిన తరువాత రెండు దేశాల ప్రతినిధుల సమావేశం జరగాలని సూచించారు. అదీన రేఖ గుర్తింపు జరిగిన తరువాత రెండు వారాలలోగా సైనిక దళాల ఉపసంహరణ జరుగుతుందని, సైనిక దళాల ఉపసంహరణకు ముందే రెండు దేశాల ప్రతినిధుల సమావేశం జరిగే అవకాశం కలదని కూడా శ్రీ సింగ్ అన్నారు.

తిరుపతికి విమాన ప్రయాణం చేసేవారికి ప్రత్యేక సౌకర్యాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 24: నవంబరు ఏడవ తేదీనుండి తిరుపతికి విమానయాన సౌకర్య ఏర్పడుతుంది. ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ నవంబరు ఏడవ తేదీన హైదరాబాద్ నుండి తిరుపతికి మొదటి విమానయానం ఏర్పాటు చేస్తున్నది.

హైదరాబాద్‌నుండి తిరుపతికి ప్రతి రోజు విమాన సర్వీసు ఉంటుంది. హైదరాబాదు నుండి మధ్యాహ్నం 3.10 గంటలకు విమానం బయలుదేరి సాయంత్రం 4.35 గంటలకు తిరుపతి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుండి సాయంత్రం 5 గంటలకుబయలుదేరి 6.25 గంటలకు హైదరాబాదు చేరుతుంది.

మద్రాసు—తిరుపతి విమాన సర్వీసు నవంబరు 10 నుండి ప్రారంభమవుతుంది. మద్రాసు—హైదరాబాద్ సర్వీసులో భాగంగా ఈ సర్వీసు ఉంటుంది.

బెంగుళూరు—తిరుపతి విమాన సర్వీసు నవంబరు 12 నుండి ప్రారంభమవుతుంది.

హైదరాబాద్ నుండి తిరుపతికి విమాన ప్రయాణం చార్జి రు. 132. మదరాసు నుండి తిరుపతికి చార్జి రు.34.బెంగుళూరు నుండి తిరుపతికి 70 రూపాయలు చార్జి ఉంటుంది.

విమాన ప్రయాణికుల సౌకర్యార్థం తిరుమల కొండ పైకి దేవస్థానం బస్సులు ఏర్పాటవుతున్నాయి. ఒక్కొక్క ప్రయాణికునికి రు. 6 చార్జి వసూలు చేస్తారు.

విమానంలో తిరుపతి వెళ్లే ప్రయాణికులకు దైవ దర్శనానికి దేవాలయ అధికారులు తగు ఏర్పాట్లు చేస్తారని ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

విమాన ప్రయాణికులు నేరుగుంట విమానాశ్రయంలో దిగగానే అక్కడనుండి కొండపైకి రవాణా సౌకర్యాలను దేవస్థానం ఏర్పాటు చేస్తున్నది.

ముస్సూరీ ఎక్స్‌ప్రెస్‌పై దుండగుల దాడి

ఇద్దరు పయాణికుల కాల్చివేత

కోత్‌ద్వారా, అక్టోబరు 24: సాయుధులయిన దుండగులు నిన్న తెల్లవారుఝామున హల్ద్వానీ—బిజ్నోర్ రైల్వేస్టేషన్‌ల మధ్య ముస్సూరీ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణికులపై దాడిచేసి మూడవ తరగతి బోగీలోని ఇద్దరు ప్రయాణికులను కాల్చి చంపారు. ఒక సైనిక హవల్దార్‌తో సహా అనేక మందిని గాయపరచారు. ప్రయాణికుల దగ్గరవున్న వస్తువులను, నగదును దోచుకుని ఆ దుండగులు పారిపోయారు.

ఢిల్లీ—కోత్‌ద్వారా స్లీపర్ కోచీలోకి ప్రవేశించడానికి కూడా దుండగులు ప్రయత్నించారు. అయితే కండక్టర్లు తలుపులు తెరువలేదు.

సాయుధ ముఠాలోని కొందరు రైలులో ప్రయాణం చేశారని, మరి కొందరు కారులో ముందుగానే వెళ్ళి హల్ద్వానీ దగ్గర మాటు వేసుకుని వున్నారని, వారు గార్డును ఎర్ర జెండా చూపవలసిందిగా బెదరించారని రైలును ఆపవలసిందిగా డ్రయివరునుకూడా బెదరించారని తెలిసింది. రైలులోవున్న దుండగులు గొలుసు లాగారు.

నందగిరిలో ప్రేలుడు: ఒకని మృతి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: కరీంనగర్ జిల్లా నందగిరి గ్రామంలో ఈ నెల 14వ తేదీన ప్రేలుడు సంభవించి ఒక వ్యక్తి మరణించాడని అక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి ఆలస్యంగా చేసిన సమాచారంద్వారా తెలిసింది.

31 సంవత్సరాల వయస్సుగల నరసిం రెడ్డి అనే వ్యక్తి సిగరెట్ కాల్చుతూ బీడీలలో వున్న కొన్ని పేపర్లకోసం వెతుకుతుండగా ప్రమాదవశాత్తు నిప్పురవ్వ ఒక కాగితంమీద పడి అంటుకుంది. మంటలు ఆర్పేలోగా మిగతా కాగితాలుకూడా తగులబడ్డాయి.

ఆ బీరువాలో వుంచబడిన కొన్ని ప్రేలుడు పదార్థాలు ప్రేలిపోయాయి. బీరువా తలుపు వూడి నరసింహారెడ్డి నుదురుకు బలంగా కొట్టుకుంది. అతడు వెంటనే మరణించ[illegible]

ఏడుకొండలవానికి అజ్ఞాత భక్తునిచే రు. 2 లక్షలు కానుక

తిరుపతి, అక్టోబరు 24: తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని హుండీలో రెండు రోజుల క్రితం ఎవరో అజ్ఞాత భక్తుడు రెండు లక్షల రూపాయల కరెన్సీ నోట్లను ఒక తుండులో చుట్టి వేశాడు.

హుండీలో సొమ్మును లెక్కిస్తున్నప్పుడు ఈ విషయం బయటపడింది. రెండు లక్షల రూపాయలు రెండు కట్టలుగా ఉన్నాయి. అవన్నీ వంద రూపాయల నోట్లు. ఇంత మొత్తాన్ని ఎవరు కానుకగా వేశారో తెలియలేదు. (స్వ. వి.)

ఇండో చైనాలో 1973 మార్చిలోగా

యుద్ధ విరమణ

సైగాన్, అక్టోబర్ 24: ఇండోచైనాలో 1973 మార్చిలోగా యుద్ధ విరమణ జరగగలదని, దక్షిణ వియత్నాం అధ్యక్షుడు థియూకాని, అమెరికా అధ్యక్షుని సలహాదారుడయిన డాక్టర్ కిసింగర్‌కు మధ్య జరిగిన చర్చల్లో పాల్గొన్నవారు చెప్పినట్లు తెలియవచ్చింది.

అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికలు (నవంబర్ 7న) జరిగేలోపుగా యుద్ధవిరమణ అసంభవమని ఆ వ్యక్తులు అన్నట్లు "టాస్ సాంగ్" దినపత్రిక నిన్న వెల్లడించింది.

అధ్యక్షుడు థియూ డాక్టర్ కిసింగర్‌లు ఈ క్రింది మూడు అంశాలపై ఒప్పందానికి వచ్చినట్లు అనధికారరీత్యా వార్తలందాయి: 1. దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి అధ్యక్షుడుథియూకాని మధ్య రాజకీయ సమాలోచనలు జరుగుతాయి. థియూ రాజీనామా కోసం కమ్యూనిస్టులు పట్టుబట్టరు. 2. సైగాన్ ప్రభుత్వం, కమ్యూనిస్టులు, తటస్థ వాదుల మొదలయినవారి ప్రతినిధులతో తాత్కాలిక ప్రభుత్వము ఏర్పాటుకు చర్చలు ఉద్దేశించబడతాయి. 3. ఇదంతా దశలవారీగా పెక్కు మాసాలపాటు జరుగుతుంది.

అయిష్టంగానే థియు ఒప్పుకోలు

తాను వ్యక్తిగతంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ త్వరలోనే యుద్ధవిరమణ జరగగలదని అధ్యక్షుడు థియూ తమకు చెప్పినట్లు పలువురు దక్షిణ వియత్నామీ రాజకీయ వేత్తలు సైగాన్‌లో అన్నారు.

శ్రీ థియూ కొద్ది రోజుల్లోనే జాతీయ శాసనసభలో ఒక ముఖ్యమయిన ప్రకటన చేయవలసి ఉన్నది. శ్రీ థియూ నిన్న ఉన్నత సైనిక, పౌర అధికారులను సమావేశపరచి చర్చలు జరిపారు. వియత్నాంలో శాంతి పథకాన్ని శ్రీ థియూ అయిష్టంతో ఒప్పుకున్నట్లు అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ముల్కీ సమస్యపై ఆందోళన తగదు

రాష్ట్ర సమైక్యతా పరిధిలో పరిష్కారానికి కృషి: మంత్రి కృష్ణారావు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కంకిపాడు, అక్టోబరు 24: ఆంధ్రప్రదేశ్ సమైక్యత, సమగ్రతకు భిన్నంకాని రీతిలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల వారిరువురికి న్యాయం కలిగే విధంగా ముల్కీ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని అన్వేషించవలసి వున్నదని, తాత్కాలికోద్రేకాలకు

"అమ్మ బ్రహ్మచారి"లో గీతాంజలి, లీలారాణి.

అమ్మ బ్రహ్మచారియా నాగభూషణం

బ్రహ్మచర్య దీక్షను నిలబెట్టుకోవడానికి యాభై ఏళ్ళుగా పాటించిన మాతుమీరావు మనస్సు పదంగి గ్రామ గ్రామాన గ్రామ వేదికలతో వినుకులను మీరించిన కథల సలో వరం అయింది. నిర్గ్రహం పట్టి నడిపింది. మళ్ళీ మళ్ళీ ఆ పదులతో మధురమైన గ్రామ వేదికలు ఆ పదంగి రూపాన ఎలా ఉంటుందో చూడాలన్న ఆకాంక్ష రేకెత్తగా పెరుగూ, గింజూ పూసుకొని పదంగి యింటికి చేరాడు. అయితే స్వప్నమందిరి పదంగ రంగుల రామచిలుక కాదని ఒక్క చూపులోనే గ్రహించాడు మారుతీరావు "ఏమిట్రా మాస్టారు. మీ పెద్దుడొత్తారా అని ఎదురు చూసి చూసి కళ్ళు మూడండి కాయలు కాసి పోనాయి. మనవంటార్రా, ప్రయ్యాత్తే, మరుద్ది చూడండి, అట్లాగే మీకు అనిపించటం లేదా" అంది అరవ పాపురాయి తమిళం భాష ప్రాణ్యం వెంగ జెయుతూ.

జరిగిన మోసం గ్రహించి ప్రతీకారంతో కుతకుత ఉడికిపోతూ వాకూ అనిపిస్తుంది బన్నాడు, "అనిపిత్తాది అనిపిత్తాది....ఏదైతెందేళ్ళు వగ్గలుపట్టి లాగి పట్టారాయె" మరి వెర్రెట్టి పాత్రను పోషిస్తూ ప్రతిభావంతంగా దర్శకత్వం వహిస్తున్న భరణి సిత్తర్స్‌వారి ఇరవయవ చిత్రం నవ రసాలను రంగరించుకుంటూ కొత్త పాకడలతో తయారవుతుంది.

పద్మశ్రీ భానుమతి పర్యవేక్షణలో, సత్యం సంగీత సారథ్యంలో సెప్టెంబరు 28, 29 తేదీలలో దాశరథి గ్రామీణ రెండు పాటలను భానుమతి పాడగా, భరణి స్టుడియోలో రికార్డింగ్ జరిగింది. ఆ పాటలు పక్షివిని క్రింద గ్రాస్తున్నాను.

"అబ్బాయిలా—అమ్మాయిలా
నా మాటలో నిజం వింటారా మీరు"
"నాలో నిన్నే చూడూ
విరసిన పువ్వుని వెన్నెలలోనా
పరవశించి నే పాడనా
నీలో నన్నే చూడనా"

కథలో పటుత్వం, కథనంలో, చిత్రీకరణలో ప్రతిభా, ప్రత్యేకత ద్యోతకమవుతున్న ఈ చిత్రంలో గుమ్మడి, రాజనాల, చంద్రమోహన్, పద్మనాభం, త్యాగరాజు, అల్లు రామలింగయ్య, పొట్టి ప్రసాద్, వీలా ఆయ్యర్, మాధవ తార ప్రమీల, రమాప్రభ, కవిత మున్నగువారు ముఖ్య తారాగణం.

మాటలు: జూనియర్ సముద్రాల, పద్మశ్రీ భానుమతి., సంగీతం: సత్యం, చాయ: లక్ష్మణగోరే, కళ: రాజేంద్రకుమార్ కథ, సినిమా అనుకరణ, దర్శకత్వాన్ని భానుమతి నిర్వహిస్తున్నది. నవంబరు విడుదల.

శ్రీనివాస

చలనచిత్ర వార్తలు

అంది సంపంగి దగ్గరగా వస్తూ.....

"కాబట్టి ఉండలేక విరహ రూపాన్ని భరించలేక వచ్చాను....." అంటూ సంపంగి నాటకంలో తమా వొ పాత్రల ధరించాడు.

"నా సొకునా సొకు— ఎంతయినయినవో" అంటూ కవ్వగిలించుకుంది సంపంగి. ఆ కవ్వగిలి భరించలేక "ఉండు చంద్రుడు చూస్తున్నాడు" అన్నాడు ప్రబంధ నాయకుడిలా మారుతీరావు.

"అది చంద్రుడేటో ఎదురింటి డూప్ లైట్" అంది సంపంగి.

"ఆడుగో కోవెల కూసింది" అన్నాడు మారుతీరావు.

"దాని మొహం.....కోడి కసాసినప్పుడు కదా భయపడాల్సింది" అంది సంపంగి.

ఇంతలో హార్మోనియం చప్పుడులో వాద్య సమ్మేళనం వచ్చింది బిలబిల మంటూ.

"ఇదేమిటట్టు అన్నాడు వసారుతీరావు.

"నా డాన్స్ మాటా! వొ పట్టు పడతా మాడు" అంటూ మారుతీరావును కూలేసి డాన్స్ ప్రారంభించింది సంపంగి. విధిలేక కూలబడ్డాడు ఆ ప్రబంధ నాయకుడు.

ఈ హాస్య సన్నివేశం ప్రముఖ హాస్య నటులు పద్మనాభం దర్శకత్వంలో తయారవుతున్న రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్ వారి "ఆ బన్న బ్రహ్మచారి"లోనిది. లుడి మెరుగులు దిద్దుకొంటున్న ఈ చిత్రంలో నాగభూషణం పద్మనాభం రామకృష్ణ రాజబాబు కె. వి. చలం గీతాంజలి లీలారాణి పాల్గొంటున్నారు.

మాటలు : పాలగుమ్మి పద్మరాజు. అప్పలాచార్య. సంగీతం : కోదండపాణి. కెమెరా జె. సత్యనారాయణ దర్శకత్వం : బి. పద్మనాభం నిర్మాత : బి.పురుషోత్తం. విడుదల : ఆంధ్ర—పీడెడ్ : లక్ష్మి ఫిలింస్. నైజాం : శ్రీ పద్మాపిక్చర్సు.

20వ చిత్రం

జనామోదం ప్రజ్ఞాశాలిని పద్మశ్రీ భాను మతి 20వ చిత్రం. ఇందులో ప్రధాన పాత్రధారిణి కథానాయిక కథనాయిక పాత్రలు పోషించి ప్రతిభ చూపిన భానుమతి ఈ చిత్రంలో తల్లి పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆమె 20వ చిత్రం. ఇందులో ఆమె పాడిన పాటలు ప్రజాదరణ పొందుతున్నాయి. ఈ చిత్రం ఆమె 20వ చిత్రం కనుక ఆమె ఇష్టపడి ఈ పాటలు పాడారు. ఈ పాటలు పాడినందుకు ఆమె పారితోషికం తీసుకోలేదు. ఈ పాటలు పాడినందుకు ఆమె పారితోషికం తీసుకోలేదు. ఈ పాటలు పాడినందుకు ఆమె పారితోషికం తీసుకోలేదు.

మద్రాసులో చిట్టిబాబు వీణకచేరి

వైణిక సార్వభౌమ చిట్టిబాబు వీణ కచ్చేరి కళాప్రియ ఆధ్వర్యములో ఇటీవల మద్రాసులో జరిగింది.

వరంలో చిట్టిబాబు కచ్చేరి ఆరంభించారు. వాలాసి, నగుమోము, సంగీతజ్ఞానము, నినువినా నమదెందు మొదలైన కీర్తనలను సహజ మధురంగా వాయించారు.

చిట్టిబాబు అభినవనలుడు పని కోసుకునే రఘువంశ సుదాంబుధి, కొమ్మలో కోయిల, వేదం కూడా అన టి కచ్చేరిలో చోటు చేసుకున్నాయి. ఇంకో విశేషం ఏమిటంటే శ్రోతలు తెలుగువారైనందున సందూరి వారి 'కొమ్మలో కోయిల' గేయాన్ని చిట్టిబాబు భావాన్ని అనుభవిస్తూ ఆనుభవిస్తూ పాడారు.

గురువాయూర్ దొరై మృదంగాన్ని, అలంగుడి రామచంద్రన్ ఘటాన్ని వాయించారు.

కార్యక్రమానంతరం కళాప్రియ కార్యదర్శి శ్రీ శంకరప్రసాద్ పత్రికలవారితో మాట్లాడుతూ కళాప్రియకు సభ్యులు తక్కువగా వున్నప్పటికీ యదోచితంగా చక్కని సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

చైనాతో చర్చలకు భారత్ సంసిద్ధత

—స్వరన్‌సింగ్ పునరుద్ఘాటన

టోక్యో, అక్టోబరు 24: చైనాతో భారత్ సంబంధాలు "స్తంభించి పోయినవని" కాని ఏ సమయంలోనైనా ఆ దేశంలో చర్చలకు ఢిల్లీ సిద్ధంగా వున్నదని భారత్ విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ టోక్యో పత్రిక నిహాన్‌కిజయ్‌కి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

చైనాతో తమ సంబంధాలు స్తంభించినవని, కాని ఇంతకంటే హీనస్థితికి అవి దిగజారబోవని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

చైనా తమ పొరుగున వున్న పెద్దదేశమని, తమ మధ్య సంబంధాలు కొంత మెరుగుపడగలవని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

"ఉభయ దేశాలలోను ఇంకా పరస్పరం దవుత్య కార్యాలయాలు వున్నాయి. ఏదేశ సంబంధాలు వున్నాయి. ఇప్పటికైనా రాయబారుల స్థాయిలో ఉభయుల మధ్య చర్చలు సాధ్యమే. రాయబారుల మార్పిడి కష్టమేమీ కాదు" అని స్వరన్‌సింగ్ అన్నారు.

"చైనాతో చర్చలకు మేము ఎప్పుడూ సిద్ధమే. మూడవ దేశం మధ్యవర్తిత్వంలపరం లేదు" అని కూడా ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్‌తో భారత మైత్రి సంబంధాలు కొనసాగుతాయని ఆయన పేర్కొంటూ, అయితే భారత్‌లో గాని, హిందూ మహాసముద్రంలో గాని సోవియట్ సైనిక స్థావరాలేవీ లేవని స్పష్టం చేశారు.

అమెరికాతో భారత్ సంబంధాలు కూడా మెరుగు పడగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

దుకాణాల గుమాస్తాల సంఘం సభ సూచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: ఆంధ్రప్రదేశ్ దుకాణాల, సంస్థల ఉద్యోగుల సభవారు ఒక తీర్మానం ద్వారా దేశమంతటికీ వర్తించగల ఏర్పాట్లతో తమకు సంబంధించిన సమగ్రమైన శాసనం చేయాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ షాప్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్య సంస్థగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మరొకతీర్మానంద్వారా కోరారు.

బియ్యం, నూనె, పప్పులు, కోత మిల్లులలో పనిచేసేవారికి కూడా దుకాణాలు—సంస్థలు చట్ట నిబంధనలు వర్తింపజేయాలని సూచించారు. నిర్ణయించిన కనీస వేతనాలను నిరసన తెలియజేస్తూ, వానిని వెంటనే సవరించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

అస్సాం గవర్నర్‌తో మీర్జా చర్చలు

షిల్లాంగ్, అక్టోబరు 24 : అస్సాంలో భాషా సంబంధమైన దుర్భల్యాలకు సంబంధించిన వాస్తవాలను తెలుసుకోవడానికి అస్సాం వచ్చిన జోడియాంగ సూరయమంత్రి శ్రీ రాజ్ నివాస్ మీర్జా రాష్ట్రంలో శాంతి భద్రతలకు సంబంధించిన తాజా పరిస్థితిపై నేడక్కడ రాష్ట్ర గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూతో మాట్లాడారు.

ఈ సంభాషణలు రెండు గంటల సేపు జరిగాయి.

సేనల తొలగింపు: పాకిస్తాన్ తోడ్పాటుకు మానెక్‌షా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 24: సేనల ఉప సంహరణ త్వరగా జరగడానికి వీలుగా పరిష్కారం కనుగొనడంలో తాము చేస్తున్న కృషికి పాకిస్తాన్ తోడ్పడగలదని భారత సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ మానెక్ షా ఆశాభావం వ్యక్తపరిచారు.

నే డిక్కడ జరిగిన సైనిక దళాల విన్యాసం సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, పాకిస్తాన్‌తో ఒప్పందానికి రావడానికి తాను శక్తివంచనలేకుండాకృషిచేస్తున్నానని పాకిస్తాన్ సహకరించడం లేదని అన్నారు.

గత 18 మాసాలుగా భారత దళాలు అగ్రశ్రేణి స్థావరాలవద్ద వున్నవని, వాటిని వెనుకకు పంపడానికి తాను శక్తి కొద్దీ కృషి చేస్తున్నానని ఉపఖండ నెలవేవరకు మన జవాన్‌లు అధికారుల క్షేమస్థైన సరిస్థితులలోనే తమ విధిని నిర్వహించవలసి వుంటుందని మానెక్‌షా పేర్కొన్నారు.

గత యుద్ధంలో ధైర్యసాహసాలు, ప్రతిభ చూపిన 97 మంది జవాన్‌లకు, అధికారులకు ఈ సమావేశంలో విశిష్ట సేవా పతకాలు బహూకరించబడినవి.

సైనిక కవాతులో మరి 850 మంది సైనికులు, అధికారులు పాల్గొన్నారు.

సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలు తమకు తెలుసునని, వీటిని తొలగించడానికి ప్రభుత్వం పరిధిలోని చర్యలు తీసుకుంటున్నదని, యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాలకు, యుద్ధ కైదీలుగా పట్టుబడిన వారి కుటుంబాలకు, వికలాంగులైనవారికి సెన్సన్లు మంజూరైనవని, ఇలా ఏ దేశంలోనూ జరగలేదని జనరల్ మానెక్‌షా వివరించారు.

మన జవాన్‌లకు, అధికారులకు గృహ నిర్మాణ కార్యక్రమాలకై ఈ యేడాదిలో రు. 65 కోట్లు ఖర్చు పెట్టబడినవని వేతనాలు, పెన్షన్ స్కేళ్ళు పెంచాలని జవాన్‌లు కోరుతున్నారని, దీనిపై వేతన సంఘానికి తాను సమగ్రమైన వివేదిక పంపానని ఆయన తెలిపారు.

ముల్కీపై ప్రాంతీయ దురభిమానాలకు లోనుకారాదు

శ్రీ వి. శ్రీకృష్ణ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: ముల్కీ నిబంధనల విషయంలో రాష్ట్ర ప్రజలు ప్రాంతీయ దురభిమానానికి ఎరకారాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వౌరవ తీసుకుని అన్ని పక్షాల వారితోను చర్చించిన మీదట సముచిత పరిష్కారాన్ని రూపొందించాలని మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వేమురుపల్లి శ్రీకృష్ణ నేడిక్కడ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా యిలా పేర్కొన్నారు :

ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకుని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని నిష్ణాతులైనవున్న రాజకీయ నాయకులు, దురుద్దేశాలు కల వారు ప్రాంతీయ దురభిమానాలురెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

కాని నిజాయితీ గల వారు, సముచితంగా ఆలోచించే వారు, రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానాంశంగా కలవారు వ్యాఖ్యసమ్మతమైన పవ్యమైన పరిష్కారాన్ని కనుగొనడం కష్టమైన విషయం కాదు.

ఇది మన్నితమైన సమస్య. దీనిపై వౌర్పుతో ఆలోచించడం అవసరం.

ఆవేశాలు పెంచుకొన్న వాతావరణంలో కనిపెలిసి జీవించాలని, భాషా, సాంస్కృతిక ఆర్థికాభివృద్ధి సాధనకు సమైక్యతను పదిల పరచు కొనాలని తెలుగు ప్రజల కన్న కలలను మరువరాదు.

సమస్యను సూత్రబద్ధమైన, ప్రజాస్వామ్యయుతమైన పరిష్కారం కనుగొనేందుకు ప్రయత్నించడానికి బదులు, ఉభయ ప్రాంతాల వారు అతిశయోక్తులతో కూడిన వాదాలను ప్రతివాదాలను చేస్తున్నందువల్ల, వాస్తవాలను వాటి వాస్తవికతాంశాలను పెడత్రోవ పట్టించడమే అవుతుంది.

సుప్రీంకోర్టు తీర్పువల్ల సమస్య మరింత జటిలమైంది. ప్రభుత్వ సచివాలయంలోను డైరెక్టరేట్లలోను కూడా ఉద్యోగులుముల్కీలు కావలసి వుంటుంది. లేదా తెలంగాణాలో చాలా కాలంనుంచి నివసిస్తున్నవారుగా వుండాలి. ముల్కీనిబంధనలు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కావడానికిపూర్వం రూపొందించబడినవి. అందు చేత నూతన పరిస్థితుల దృష్ట్యా వాటిని పునఃపరిశీలించి, తగిన సవరణలు చేర్చాలి.

రాజధానిలో ఆంధ్రప్రాంతంవారికి ఉద్యోగావకాశాలు వుండవన్న భయాందోళనలను తొలగించాలి.

రాష్ట్రం ఏర్పడినప్పుడు ప్రభుత్వోద్యోగాలలో కొన్ని రకాల పదవులకు తెలంగాణా ప్రాంతంవారికి స్థానిక నివాసార్హత క్రింద చట్టబద్ధమైన అవకాశం కలిగించబడింది. కాబట్టి తెలంగాణా ప్రాంతానికి రక్షణ కలిగించడానికి ఇది అవసరమే.

ముల్కీ నిబంధనలపై నిర్వచనం గురించి గాని, పర్యవసానాలపై గాని సుప్రీంకోర్టు తన తీర్పులో ఏమీ చెప్పనందున ఉభయప్రాంతాల ప్రయోజనాలకు దెబ్బతగులని విధంగా న్యాయమైన, సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనడం శ్రేయస్కరం అవసరమైంది.

పునర్వ్యవస్థీకరించబడిన రాష్ట్రం ఇప్పుడు వున్న దృష్ట్యా ముల్కీ నిబంధనల వర్తింపుపై కొత్త ఆలోచనలు చేయాలి.

న్యాయమైన పరిష్కారాన్ని మా పార్టీ కార్యవర్గం ఇదివరకే సూచించింది. తమాసీల్దారు, దానికి సమానమైన పదవుల స్థాయి వరకు ఉద్యోగాలను ప్రాంతీయం చేయడమే ఈ పరిష్కార మార్గం.

తహసీల్దారు పదవికి మించిన ఉద్యోగాలను రాష్ట్రీయం చేయాలి. ఇవి నుంచి జనాభా ప్రాతిపదికపై 2:1 నిష్పత్తి ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలి. పట్టణాలలోనివసిస్తున్న వారందరికీ అక్కడ విద్యావకాశాలు కలిగించాలి.

పైన తెలిపిన అంశాలు గల పరిష్కారాన్ని చట్ట సమ్మతం చేయడానికి శాసన రూపంలో వుంచాలి.

రోశయ్య సూచన:

అసెంబ్లీ రహస్య సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: ముల్కీ సమస్యపై నాలుగు కోట్లమంది తెలుగు ప్రజలతోపాటు శాసన సభ్యులు కూడా ఆందోళన చెందుతున్నారనీ, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం ఆవరణ సాధ్యమయ్యే నిర్ణయానికి రావడానికిగాను శాసనసభ్యుల అభిప్రాయాలను తెలియజేయాలనీ, అందుకు శాసన సభ రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందనీ శాసన మండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య నేడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ హైదరాబాదులో ఉన్న సమయంలో శాసనసభ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని శనివారం 26వ తేదీన ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తే బాగుంటుందనీ, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను శ్రీ చవాన్ స్వయంగా తెలిసికొనే వీలు ఉంటుందనీ ఆయన పేర్కొన్నారు.

కూర్మాచార్యుల విజ్ఞప్తి

నిర్ణయంకోసం వేచిచూడండి

హైదరాబాద్, అక్టోబరు 24 : ఏవరానికి సమైక్యం లేకుండా సమైక్య రాష్ట్రపు ప్రయోజనం దృష్టితో ముల్కీ నిబంధనల అమలు ప్రభుత్వ పరిశీలనలో గలదని శాసన మండలి సభ్యుడు శ్రీ ఎన్. టి. పి. వి. కూర్మాచార్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శాసన సభ్యులు, ప్రభుత్వం సమస్యను పరిష్కరించే లేక పోతే భవిష్యత్ కార్యక్రమం తీసుకునే అవకాశం విద్యార్థులకు, ప్రజలకు గలదన్నారు. నిర్ణయం కోసం వేచి చూడవలసిందిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

ముల్కీ నిబంధనలు అమలు పరచరాదు

కర్నూలు, అక్టోబరు 24 : ముల్కీ నిబంధనలు అమలువల్ల ఆంధ్రులకు తీరని నష్టం జరుగు తుందని శాసన సభ్యుడు శ్రీ బజ్జాజెంకటరెడ్డి పేర్కొన్నారు. సర్వీసులలోనే కాక కళాశాలల ప్రవేశంలో కూడా జంటనగరాలలో ఆంధ్రప్రాంతంవారు యిబ్బందులకు గురవుతున్నారనిఅన్నారు. ముల్కీ నిబంధనల అమలువల్ల సచివాలయంలోను, కార్యాలయాలలోను ఆంధ్రులకు అవకాశాలు పోవడమేగాక వెనుకటి నిజాం రాష్ట్రంలో కర్ణాటకులకు, మహారాష్ట్రులకు అవకాశం కలుగుతున్న దన్నారు. అందువల్ల ముల్కీ నిబంధనలు అమలు పరచ రాదు.

గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం సూచన

కాకినాడ: ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం తూర్పుగోదావరిజిల్లా శాఖ సభ్యులు మొన్న ఇక్కడ సమావేశమై ముల్కీ నిబంధనల సమస్యను చర్చించి, ఈ విషయములో రాష్ట్ర ఎన్. జి. ఒ. ల సంఘం వ్యక్తం చేసిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పక్షపాత నిర్ణయాన్ని తీసికొనే అవకాశం లేకుండా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసికొని ముల్కీ నిబంధనలను రద్దుచేస్తూ ఆర్డినెన్సును జారీ చేయాలని కోరారు.

కాలేజి గెజిటెడ్ ఉద్యోగుల సంఘం

మంచిర్యాల : రాష్ట్ర ప్రభుత్వ కాలేజీ గెజిటెడ్ ఉద్యోగులసంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. కృష్ణమూర్తి ఒక పత్రికా ప్రకటన చేస్తూ ముల్కీ నిబంధనల విషయంలో సహజం వహించవలసిందనీ, రాష్ట్ర సమైక్యతను దెబ్బతీయడి ఉన్న ముఖ్యమంత్రిని బలపరిచాలని కోరారు.

ఆమరణ నిరాహారదీక్ష: తెనాలిలో

తెనాలి: ముల్కీ నిబంధనలను రద్దు చేస్తూ ఆర్డినెన్సును జారీ చేయాలని రాష్ట్రస్థాయి కార్యాలయాలలో సగభాగాన్ని హైదరాబాదు నుంచి ఆంధ్ర ప్రాంతానికి తరలించాలనీ, హైకోర్టు బెంచిని ఆంధ్ర ప్రాంతంలో నెలకొల్పాలని కోరుతూ తాము ఈ నెల 26 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి తెనాలిలోని ఆలపాటి వెంకట్రామయ్య పురపాలక భవనాలకు ఎదురుగా ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించనున్నట్లు రేపల్లెతాలూకా ఉల్లిపాలెం గ్రామస్తుడు శ్రీ టి. సాంబశివరావు తెలియజేశారు.

ఎక్స్‌టెంజిలద్వారానే ఉద్యోగాలు

వివిధ శాఖలకు త్వరలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: నాలుగవ శ్రేణినుంచి, పై హోదా వరకు గల ఏ ఉద్యోగం విషయంలోను, ఉపాధి, శిక్షణ డైరెక్టరేట్‌ను అలక్ష్యం చేసి, వేరుగా నియామకాలు జరపరాదని రాష్ట్రప్రభుత్వ శాఖలన్నింటికీ ఆదేశిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గట్టి ఆదేశాలను జారీ చేయ్యనున్నదని విశ్వసనీయవర్గాల ద్వారా ఇక్కడ తెలియవచ్చింది. ఈ ఉత్తర్వు త్వరలో రాగలదని భావించబడుతున్నది.

ఇదివరలో ఎగవేత జరిగిన సందర్భాలు ఉన్నవి గనుక ఈ ఉత్తర్వును తు. చ. తప్పకుండా అనుసరించాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆదేశాలిచ్చినట్లు తెలియవచ్చింది.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలలో ఖాళీలు పడి ఉన్నప్పటికీ, ప్రభుత్వ శాఖలు కొత్త అభ్యర్థులను పెద్ద సంఖ్యలో తీసుకుంటున్నట్లు రాష్ట్రప్రభుత్వానికి సమాచారం అందింది. ఈ పద్ధతిని అరికట్టకపోతే ఉపాధి, శిక్షణకు ప్రత్యేక విభాగం అవసరం అవుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిని కాదని నేరుగా నియామకాలు జరపడం విషయంలో ప్రభుత్వం శాఖలు ఒకరకం గుత్తాధికారాన్ని అమలుపరుస్తున్నవని ఉపాధి, శిక్షణ డైరెక్టరేట్ ప్రభుత్వ దృష్టికి తెచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

గ్రామాధికార్ల కోర్కెలు: సూత్రప్రాయంగా ప్రభుత్వం సమ్మతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24 : ఆంధ్ర రాష్ట్ర గ్రామాధికారుల కోర్కెలలో చాలా వాటిని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది.

గ్రామాధికారులకు చెందిన పెక్కు సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రాగలదని తమ సంఘం ఆశిస్తున్నదని ఆంధ్ర రాష్ట్ర గ్రామాధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణలు చెప్పారు.

ఈ సంఘ కార్యవర్గం ఈనెల 26 వ తేదీన ఇక్కడ సమావేశమై, సచివాలయంలో ప్రభుత్వానికి, ఈ సంఘం ప్రతినిధులకు మధ్య నిన్న, ఈ రోజున జరిగిన చర్చలను సమీక్షిస్తుంది. భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

ఈ సంఘ అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు సంయుక్తంగా నేడు జారీచేసిన పత్రికా ప్రకటనలో ఈ క్రింది అంశాలు పేర్కొనబడినవి :

"ముఖ్యమంత్రి చొరవ ఫలితంగా ప్రభుత్వ సచివాలయంలో విద్యామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సమక్షంలో నిన్న, నేడు చర్చలు జరిగాయి.

ప్రభుత్వం తరపున రెవిన్యూ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామిరావు సహా, రెవిన్యూబోర్డు ప్రధాన సభ్యుడు శ్రీ ఎస్. భగవాన్‌దాస్, ఉపకార్యదర్శి శ్రీ ఎస్. రాఘవ, రిజిస్ట్రేషన్, స్టాంపుల ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పీర లాఖన్, ఇతర ఉన్నతాధికారులు ఈ చర్చలకు హాజరైనారు.

గ్రామాధికారుల తరపున సంఘం అధ్యక్షులు శ్రీ జి. వాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ, సహాధ్యక్షులు శ్రీ జి. ఎమ్. వెంకటరావు, శ్రీ కె. ఎస్. శంకరరావు, శ్రీ వి. బి. ఎస్. పంక్రపాణిరావు, శ్రీ బి. వెంకయ్య, శ్రీ ఎమ్. రామారావులు పాల్గొన్నారు. చర్చలు సౌహార్దపూర్వక వాతావరణంలో జరిగాయి.

బండరాయి వేసి భర్తను చంపిన భార్య

హైదరాబాద్ కోర్టులో విచారణ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: హైదరాబాద్ జిల్లా వికారాబాద్ తాలూకాలోని గంగారాం అనే గ్రామంలో భర్తను హత్య చేసిన స్త్రీపై నేడు కోర్టులో అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ వి. నరసింహారావు ఎదుట విచారణ ప్రారంభమైంది.

ఈ కేసులో సాక్ష్య సేకరణ నిన్న ముగిసింది.

లక్ష్మమ్మ అనే స్త్రీ తనభర్త నరసయ్యను తలపై బండరాయి వేసి హత్య చేసినట్లు ఆరోపించబడింది.

నరసయ్యకు త్రాగుడు అలవాటున్నది. ఎప్పుడూ భార్యను కొడుతుంటాడు. ఇతడికి ఒక వ్యారీ ఉంది. దానిలో రాయి త్రవ్వి జీవిస్తుంటాడు.

గత మే 29వ తేదీన నరసయ్య, అతని భార్య లక్ష్మమ్మ, వారి పదేళ్ల కొడుకు మల్లయ్య కలసి క్వారీకి వెళ్లారు. నరసయ్య తన భార్యను కొట్టాడు. దీనితో భార్యకు బాగా కోపం వచ్చి, 14 అడుగుల గోయిలో రాయి కొడుతున్న భర్తమీద పెద్ద బండ పడవేసింది. నరసయ్య తలకు తీవ్రమైన గాయాలు తగిలి మరణించాడు.

లక్ష్మమ్మ, కొడుకు కలసి నరసయ్య శవాన్ని ఆ గోతిలోనే ఉంచి మన్ను పోసి గోతిని కప్పివేశారు. రెండు రోజుల తర్వాత లక్ష్మమ్మ భర్త బంధువులతో ఈ సంగతి చెప్పింది. ఆ బంధువు ఈ విషయాన్ని పోలీసులకు చెప్పాడు.

ఆ తరువాత ఆ గోతిలోనుంచి శవాన్ని బయటకు తీశారు. లక్ష్మమ్మ ఆ గ్రామం నుంచి పరారయింది. కాని జూన్ 4వ తేదీన అరెస్టు చేయబడింది. ప్రాసిక్యూషన్‌వారు నలుగురు సాక్షులను విచారించారు. నరసయ్య కొడుకు మల్లయ్య విషయాలన్నీ వివరించాడు.

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. సీతాపతి, శ్రీ నత్తూర్ చంద్రశేఖర్‌లు వాదించారు.

—:o:—

నల్గొండ:

ఇండ్ల పన్నుల విధానంపై రేటు పేయర్ల నిరసన

నల్గొండ, అక్టోబరు 24 : నల్గొండ పట్టణ సంక్షేమ, రేటు పేయర్ల సంఘం సమావేశం యిటీవల జరిగింది. పెట్టుబడి విలువపై యిండ్లపై పన్ను విధించే పద్ధతికి వ్యతిరేకతను తెలియ జేశారు.

పెట్టుబడి విలువపై ఇండ్లపన్ను విధించవలసిందిగా పురపాలక సంఘాలకు యిచ్చిన ఉత్తర్వును ఉపసంహరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. బీబీనగర్—సిడికూడి రైలు మార్గం సత్వరం మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

నల్గొండజిల్లాలో ఇంకా ఎక్కువ చౌక దుకాణాలు ప్రారంభించాలని కోరుతూమరొక తీర్మానం చేశారు.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
"స్టీల్‌క్రిట్ హౌస్", 4 వ అంతస్తు,
దసీషా వాచా రోడ్, బొంబాయి—20.

రామేశ్వరం/తలైమన్నార్ షిప్పింగ్ సర్వీసు

రామేశ్వరము మరియు తలైమన్నారు మధ్య t. s. s. "ఇర్విన్" ప్రయాణము చేయు ప్రాంతమునందలి వాతావరణ పరిస్థితులు నిమ్కిరి అనుకూలముగా వుంటూన్నందును, 1972 నవంబరు మరియు డిసెంబరు మాసములందు యీ నౌకాయాన సర్వీసు నిలిపివేసి యుంచబడునని ప్రయాణీకులైన ప్రజలందరికి యీ నోటీసు ద్వారా తెలుపు పరచడమైనది. ఇట్లు, యీ ప్రయాణములు నిలుపుదల చేయుటకు ముందుగా యీ నౌక యొక్క చివరటి ప్రయాణము రామేశ్వరం వైపునుండి తేదీ 30 అక్టోబరు 1972 నుండియు, తలైమన్నారు వైపు నుండి తేదీ 31 అక్టోబరు 1972 నుండియు ఉండగలదు. ఈ నౌకాప్రయాణములు మరల 1973 జనవరి 1వ తేదీ నుండి రామేశ్వరము నుండి t. s. s. "ఇర్విన్"

గంటల పంచాంగం

శ్రీవిరోధి సం. ఆశ్వయుజ బ. తదియ 1972 కం. అక్టోబరు 25 బుధవారం బు. తదియ ఉ. 7–57, ఏష్యమి తె. 4–48 రోహిణి రా. 10–33 వర్జ్యం ప. 3–24 ల 4–50 కు. బ. పంచమి అక్టోబరు 26 గురువారం సు. పంచమి రా. 2–8, మృగశిర రా. 3–29, వర్జ్యం తె. 4–21 ల 5–51 కు.

శ్రీవేంకట శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరు శేయుని యొవరించిన
వరవర యుప్రియమున తన మనంబునకును దా
నొరులకు నది సేయకుమికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీవిరోధి సం. ఆశ్వయుజ బ. తదియ
బుధవారం

వియత్నాంను గురించిన వార్తలు

వియత్నాంనుగురించి ఇటీవల ఇటీవల వస్తున్న వార్తలనుబట్టి చూచి వల్లెంతే అక్కడ ఏదోజరుగుతున్నట్లే కనిపిస్తుంది. పారిస్‌లో రహస్య మంతనాలు ముగించుకుని సైగాన్ కు డా. కిస్సింగర్ వచ్చిన దగ్గరనుంచీ అనేకరకాల వార్తలు వ్యాప్తిలోకి వస్తున్నాయి.

సైగాన్‌లోను, కంబోడియా రాజధాని ప్నాంపెన్‌లోను డా. కిస్సింగర్ మంతనాలు జరిపారు. ఈ మంతనాలు సుదీర్ఘంగా కూడా జరిగాయి. ఈలోగా డా. కిస్సింగర్ కొన్ని ప్రయోజనకరమైన కార్యాలను సాధించినట్లు చెప్పబడుతున్నది. ముందు ఏటువంటి పరిష్కారానికిగాని కలిసిరాని దక్షిణాసియత్నాం అధ్యక్షుడు శ్రీ విన్‌గుయెన్‌వాంథ్యూ ఇప్పుడు ఒక మార్గానికి వచ్చినట్లు చెప్పబడుతున్నది.

అమెరికా అధ్యక్షుని ప్రత్యేకదూత డా. కిస్సింగర్ వియత్నాంలో యుద్ధ విరమణనుగురించి చేసివున్న ఒక సవరింపునను దక్షిణవియత్నాం అధ్యక్షుడు 'సూత్రప్రాయంగా' ఆమోదించినట్లు, ఆ యుద్ధవిరమణ నవంబరులో అమెరికా అధ్యక్షుని ఎన్నికలకు ముందు ప్రకటింపబడగలదనికూడా చెప్పబడుతున్నది.

కమ్యూనిస్టులతో మిశ్రమ ప్రభుత్వానికి ఎంతమాత్రము అంగీకరించనని అంటూవచ్చిన అధ్యక్షుడు థ్యూ ఆ ప్రతిపాదననుకనీసంచర్చిస్తానిఅన్నట్లు ఈ వార్తలనుబట్టి తెలియవస్తోంది. సైగాన్‌లోని రాజకీయవర్గాలవారు ఇది పరిస్థితిలో కొంత పురోగమనం అని అనుకొంటున్నట్లు చెప్పబడుతున్నది.

ఇది ఇట్లావుండగా పెకింగ్‌లోని ఉత్తర వియత్నాం ప్రతినిధులు అచ్చటి కమ్యూనిస్టు దౌత్యవర్గాల వారితో మాట్లాడుతూ కొద్దిరోజుల్లో వియత్నాం వ్యవహారంలో కొత్త పరిణామాలు సంభవించగలవని చెప్పినట్లు కొన్నివార్తలు అందాయి. ఇట్లా డా. కిస్సింగర్ దౌత్యం పారిస్‌మొదలు సైగాన్‌మీదుగా ప్నాంపెన్ వరకుసాగి, వియత్నాంలో ఒక కొత్త పరిస్థితిని సృష్టిస్తున్నదని చెప్పవచ్చు. అయితే ఇంతవరకు నడిచిన వియత్నాంచరిత్రను బట్టి అక్కడి పరిణామాలు ఎట్లా ఉంటాయన్న దాన్నిగురించి ఖచ్చితంగా చెప్పటం ఎవరికైనా కష్టమే. అయినా పరిస్థితి ఇంతవరకూ వచ్చిన తరువాత కొంత ఆశాభావంతోనే ఫలితాలను గురించి ప్రపంచం ఎదురుచూడవచ్చు.

జిల్లా కేంద్ర ఆసుపత్రులలో చెప్పుకోతగ్గది

ఏలూరు హెడ్‌క్వార్టర్సు సూపరింటెండెంటు శ్రీ హరిశ్చంద్రఖన్నా.

ఏలూరు జిల్లా కేంద్ర ఆసుపత్రిని పశ్చిమ గోదావరిజిల్లా కృష్ణాజిల్లానుంచి విడిపోయిన తర్వాత నిర్మించారు. ఇది కట్టినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగానే ఉండినది. అందుచేత దానిని సువిశాలమయి స్థలంలో అన్ని హంగులతోనూ కట్టారు.

తలుచుకుంటే వైద్య కళాశాలని కూడా దీనికి అనుబంధంగా ఏర్పరచవచ్చు.

ఏలూరు ఆసుపత్రిలో ఆధునిక వైద్య కేంద్రాలలో ఉండవలసిన విభాగాలు చాలా ఉన్నాయి. ఒక 'ముక్కు — చెవి — గొంతు' విభాగంలో తప్ప తక్కిన వాటన్నిటితోనూ ప్రత్యేక నిపుణులు ఉన్నారు.

అయితే, ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టరు హరిశ్చంద్రఖన్నాగారు విదేశాలలో కూడా పని అంగాలకి సంబంధించిన వైద్య విజ్ఞానం సంపాదించుకు వచ్చారు. కనుక అవసరమయినప్పుడు ఆ విభాగం చూసుకుంటూ ఉంటారు.

డా. ఖన్నా హైదరాబాదులో స్థిరనివాసం ఏర్పరచుకున్నవారు, పుట్టుక వల్ల పంజాబు ప్రాంతం వారే అయినప్పటికీ.

1000 నుంచి 1500

'మునుపు ఇక్కడికి రోజూ 1000 మంది బయటనుంచి వైద్యం కోసం వచ్చేవారు. ఇప్పుడు 1500 మంది దాకా వస్తున్నారు : అందుచేత వైద్యాధికారుల మీద పని వత్తిడి ఎక్కువ అయింది' అంటారు డా. ఖన్నా.

మొదట ఈ ఆసుపత్రిలో 300 పడకల ఏర్పాట్లు మాత్రమే చేశారు. అవసరాన్నిబట్టి వీటిని 450 — 460 దాకా పెంచారు. అందుచేత ఆసుపత్రిలో వరండాలలో కూడా రోగులకి పక్కలువేసి పడుకోపెడుతూ ఉంటారు.

'అదనంగా 150 — 160 మంచాలు ఎకరాడివి?' అని అడిగితే, 'పాతవాటిని కొన్నిటిని బాగు చేయించాము, కొత్తవి కొన్నిటిని సంక్షేమనిధి ద్వారా సంపాదించాము' అంటారు డా. ఖన్నా.

ఎయిర్ కండిషన్‌డ్ గది

ఏలూరుజిల్లా ఆసుపత్రికి ఒక ప్రత్యేకత ఉంది. ఇందులో ఆపరేషను గదిని ఎయిర్ కండిషను చేయించారు.

'ఈ సౌకర్యం ఇతర జిల్లా కేంద్ర ఆసుపత్రి మరెందులోనూ లేదు' అని చెప్పారు ఆసుపత్రి సూపరింటెండెంటు.

'మందుల సప్లయి ఎలాగ ఉంది?' అన్న ప్రశ్నకి ఆయన ఇలాగ సమాధానం చెప్పారు:

'మాకు 2.5 లక్షల రూపాయల మందులు ముదిరిన వారికే (పాసిటివ్ రోగులకే) ప్రవేశం ఇస్తున్నాము. అంత ముదరనివారు (అంటే నెగెటివ్ రోగులు) కూడా లోపలే చికిత్స పొందితే మంచిది. బయట ఉంటే అశ్రద్ధ చేస్తారు. క్రమంగా పాసిటివ్ రోగులుగా మారిపోతూ ఉంటారు.....'

ఆసుపత్రిలో ఉండే రోగులలో బాటు వచ్చిన వారికోసం ఊరిలో ఒక సత్రం కూడా కట్టారు, కాని, అది ఆసుపత్రికి కొంత దూరంలో ఉంచడటం చేత చాలామంది అక్కడికి వెళ్లకుండా ఆసుపత్రి గేట్ల ముందు ఆరుబయటే వండుకుని కాలక్షేపం చేస్తూ ఉంటారు.

ఏలూరు ఆసుపత్రి కట్టినప్పుడు లోపలి మురికినీరు, కల్మశం వగయిరాలని పరిశుభ్రపరిచి నిరపాయకరంగా మార్చి బయటికి వంపే యంత్ర పరికరం ఒకటి కొన్నారు. అది ప్రస్తుతం చెడిపోయి పడిఉంది. బయటికి పోయే మురికినీరు రోగ వ్యాప్తి చేయవచ్చు. అధికారులు ఈ ప్రమాదాన్ని గుర్తించాలి.

'ప్రసూతి వార్డులో పరుపులమీద రెక్సిన్ గుడ్డ వేయించి తరుచు శుభ్రపరచటానికి తగిన వీల్లు కలిగించాము.

'మంచాలు, లాకర్లు, మొదలయిన వాటికి రంగు వేయించి శుభ్రంగా, చూడటానికి ఆకర్షణీయంగా ఉంచటానికి ప్రయత్నాలు చేస్తున్నాము' అన్నారు నాతో డా. ఖన్నా.

ఆసుపత్రిలో కింద తరగతి ఉద్యోగులు అందరూ శ్రద్ధగా పనిచేస్తే ఆసుపత్రి ఇంత కన్నా ప్రజలకి ఉపయోగకరంగా ఉంటుందనీ, కొందరు కార్మిక సంఘాలు దీనికి అడ్డుపడుతన్నాయనీ సూపరింటెండెంటు గారితో మాట్లాడినప్పుడు చూచాయగా తెలిసింది.

* *

ఆయుర్వేద, యూనానీ ఆసుపత్రులు

పయిన చెప్పిన అలోపతి ఆసుపత్రి కాక ఏలూరులో నాలుగు ఆయుర్వేదం ఆసుపత్రులు, ఒక యునానీ ఆసుపత్రీ ఉంది. ప్రజాసామాన్యానికి వైద్యం అందుబాటులో ఉండటానికని పురపాలక సంఘం వారు వీటిని నిర్వహిస్తున్నారు.

వీటిలో వచ్చిన రోగులకి మందు ఇచ్చినంపే సదుపాయం మాత్రమే ఉంది.

వీటికి సగటున రోజుకి 150 మంది రోగులు వచ్చి చికిత్స పొందుతూ ఉంటారు. కాని, మందులు సరిగ్గా సరఫరా కాని పక్షంలో రోగుల సంఖ్య తగ్గుతూ ఉంటుంది.

ప్రతి వైద్యశాలకీ సంవత్సరానికి రు.3000 విలువకల ఆయుర్వేదం మందులూ, రు. 1000 ఖరీదు చేసే అలోపతీ మందులూ సరఫరా కావాలని పురపాలకసంఘం నిర్ణయించినా నిజానికి వీటిలో 60 శాతంమాత్రమే సరఫరా అవుతాయి.

దీనికి కారణాలు ఏమిటి?

ముఖ్యమయినవి కొన్నిటిని వివరించవచ్చు. ఈ వైద్యశాలల నిర్వహణ పరిశీలిస్తే వాటికి 'నాథుడనే వాడు ఎవరయినా ఉన్నాడా?' అనిపిస్తుంది. పురపాలక సంఘం వారి నిర్వహణ అని పేరే కాని కమిషనరుకి కూడా మందుల సరఫరా విషయంలో ఏమీ అధికారంలేదు. వైద్యశాఖ అధికారి తయారు చేసిన మందుల జాబితా ఆమోదం కావాలంటే హైదరాబాదులోని డయిరెక్టర్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ దగ్గరికి వెళ్లిరావాలి. దీనికి చాలాకాలం పడుతుంది. ఒకప్పుడు 6 నెలలు పట్టవచ్చు. మరొకప్పుడు అంతకన్నా ఎక్కువ కాలం పట్టవచ్చు. 'ఆలస్యం ఎందుకు కావాలి?' అంటే, అన్ని పురపాలక సంఘాల వారి జాబితాలనీ పరిశీలించేందుకు ఈ అధికారి ఒకరే అంటారు.

మందుల జాబితా ఆమోద ముద్రపడి తిరిగి వచ్చేసరికి పురపాలక సంఘం వారిదగ్గర డబ్బు ఉండకపోవచ్చు.

చివరికి పురపాలక సంఘం వారు ఎలాగో మందులకి ఆర్డరుఇస్తారు. వారి ఆయుర్వేదం మందుల ఆర్డరుని మదరాసులోని ప్రభుత్వదేశీయ అవసధ పారిశ్రామిక సంస్థ సంపాలి. ఎలోపతీ మందులని హైదరాబాదు ప్రభుత్వం స్టోర్స్ సంపాలి.

ఈ రెండు సంస్థలూ తమ వీలువిబట్టి మందులు సంపుతాయి. కొన్ని సమయాలలో కావలసిన మందులు అన్నిటినీ ఆడిగినంత మొత్తాలలో సంపరు. కొన్నిటిని అధికంగానూ కొన్నిటిని తక్కువగానూ సంపుతారు. ఉదాహరణకి ఒక వైద్యశాలవార ఒక అంశాన్ని 50 పవునులు సంపమంటే 100 పవునులు సంపారుట.

సంతకాల ఫలితం

ఈ చిక్కురా ఒకటేకాదు. హైదరాబాదులో డయిరెక్టర్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ ఆఫీసులో చిన్న ఉద్యోగులు తమకితోచినట్లు జాబితాలలో మార్పులు చేస్తూ ఉంటారు, పయి అధికారులు వీటిని గమనించకుండా సంతకాలు పెడుతూ ఉంటారు.

ఎన్నో సమయాలలో వైద్యశాలలలో సామాన్యంగా కావలసివచ్చే టించర్లు, కట్టుకట్టే 'గాజ' దొరకదు.

ఫిర్యాదులు చేస్తే ఎవరికి చెయ్యాలి?

ఒక వైద్యశాలలో ధర్మామీటరు పగిలి 4 సంవత్సరాలు అయింది. ఈ చిన్న వస్తువుని కొని ఇచ్చేవారు లేరు! ఊళ్లో బజారులో ప్రభుత్వ 'ఎప్రూవ్' చేసిన రేటుకి ధర్మామీటరు దొరకదు. అందుచేత అక్కడ దీనిని కొనే అధికారం పురపాలక సంఘం వారికి లేదు. హైదరాబాదునుంచి రావలసిందే....

'ఈ వైద్యశాలలని తరుచు తనిఖీ చేసే వాటి అవసరాలని తెలుసుకునే అధికారులు ఎందరు?' అంటే రాష్ట్రం అంతటికీ ఒకరే ఒకరు అని తెలిసింది!

నాకు తెలిసిన ఒక ఆసుపత్రికి తనిఖీ అధికారి వచ్చి 6 సంవత్సరాలు అయింది.

ఈయన వచ్చేదాకా పాడయిపోయిన వస్తువులని దాచి ఉంచాలి వైద్యశాల అధికారి.

మంతులారు

అసలు 'ఇండియన్ మెడిసిన్' శాఖని ఇంకా ఏదో ముఖ్యమయిన శాఖ గల మంత్రిగారికి ఆంట గడ్తారు. తగిన శ్రద్ధ చూపటం కష్టం అవుతుంది. పట్టణాలలో ఆలోపతీ ఆసుపత్రులని సందర్శించి వెళ్లే అమాత్యులు ఎవరూ ఆయుర్వేద వైద్యశాలలకి రారు.

ప్రస్తుతం దేవాదాయశాఖ మంత్రిగారికే ఈ శాఖ కూడా వప్పచెప్పారు.

వారు ఏలూరుకి గత 6, 7 నెలలలో 20 సార్లయినా వచ్చారు కాని, ఈ వైద్యశాలలని ఎన్నడూ సందర్శించ లేదు.....

ఇక ముందయినా వీటిమీద మరికొంత శ్రద్ధ చూపిస్తారని ఆశిద్దాము!

—ఎం. చంద్రశేఖర్

పాఠకుల లేఖలు

భాషారాష్ట్రాలు

అర్యా!

భాషా రాష్ట్ర నిర్మాణాన్ని కాంగ్రెసు పార్టీ ఏనాడో ఆమోదించింది. పరిపాలనా సౌలభ్యానికి ఆయా ప్రాంతాల సర్వతోముఖ సత్వర అభివృద్ధికి భాషాప్రయుక్త రాష్ట్రాలు ఉద్దేశింపబడినవి. ప్రస్తుతం తెలంగాణా ప్రాంతములో తెనుగు మాత్రమే కాక యితర భాషలు మాట్లాడేవారు కూడా ఉన్నారు. తెలంగాణా ప్రజలు ఆ భాషలు మాట్లాడే వాళ్ళు తమతో కలిసి ఉండడానికి వ్యతిరేకించడం లేదు. కాని తెలుగు మాట్లాడే సరారారు రాయలసీమ ప్రాంతాలవారి మీద మాత్రమే వ్యతిరేకతను ప్రకటిస్తూ ఉన్నారు. ఈ భావము తగదని మనవి చేస్తున్నాను. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాతనే తెలంగాణా ప్రాంతము పారిశ్రామికంగానేమి వ్యవసాయికంగానేమి ఎంతో అభివృద్ధి పొందినదనే విషయాన్ని విస్మరించరాదు. తెలుగుజాతి సమైక్యతకు భంగం కలిగే విషాదకరమైన పరిణామాలకు తావివ్వకూడదు. సమాన అవకాశములు మానవమాత్రు లందరికి ఉండవలెనే ఉదారాశయం విస్తృతంగా వ్యాపించి ఉండే యీ కాలంలో మాకు ప్రత్యేక సదుపాయాలని కోరవలసిన పరిస్థితి శోచనీయమని నా భావం. కాబట్టి ఇప్పుడు రాష్ట్ర సమైక్యతను దృష్టిలో పెట్టుకొని ముల్కీ రూల్సుపై త్వరలోనే ప్రభుత్వము సముచిత నిర్ణయం తీసికొని ప్రశాంత ప్రజాజీవితానికి దోహదం కల్గించడ మెంతైనా అవసరం. లేకపోతే తీవ్ర పరిణామాలకు గురి కావలసి వస్తుంది.

ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును అమలు పరచడములకి సహజంగా కొన్ని చిక్కులు ఉత్పన్నమవుతాయి. కేవలం న్యాయమని సాంకేతిక సంకుచిత దృష్టిలో ఈ సమస్యను పరిష్కరింప పూనుకుంటే మరికొన్ని అదనపు సమస్యలు ఎదురవుతాయి. ఉద్యోగ నియామకములకు సంబంధించిన విషయము కాబట్టి ఎంతమంది జీవితాలతోనో ఈ సమస్య ముడిపడి ఉన్నది. కాబట్టి ఎవరికీ అన్యాయం జరుగకుండా ఈ సమస్యను పరిష్కరించవలెనని నా మనవి.

రాష్ట్ర సమైక్యతకు, ఉభయ ప్రాంతాల వారి ప్రయోజనాలకు భంగకరం కానివిధంగా ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుతున్నాను. సుప్రీంకోర్టు తీర్పు ఒకవర ప్రజలకు ఆనందాన్ని మంపీకరికి సంక్షోభాన్ని సృష్టించింది. ఈ ప్రమాదాన్ని తొలగించవలసిన బాధ్యత పార్లమెంటు పైన ఉన్నది. పార్లమెంటు న్యాయంగా వ్యవహరించవలసిన బాధ్యత ఏర్పడింది. భారత ప్రధాని చొరవ చేసికొని యీ క్లిష్ట సమస్యను పరిష్కరించి ఆంధ్రప్రాంత ప్రజలకు న్యాయము చేకూర్చగలరని ఆశిస్తున్నాను.

(అనంతపురం.) అనంత వెంకటరెడ్డి
ఎం.ఎల్.సి.

విద్యుచ్ఛక్తి కొరత కోటా నిర్ణయించుట

అర్యా!

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరత మూలముగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డువారు 1972 అక్టోబరు నుండి యింధ్ల యొక్క విద్యుత్ వాడకములో కోత విధించినారు. అట్లు వాడకము కోటా నిరయించుటలో వారు 1972 ఆగస్టు నెల వాడకమును స్టాండర్డుగా తీసుకొని, సదరు ఆగస్టు నెల వాడకములో 25 శాతం కోత విధించినారు. అటుల ఒక నెలవు మాత్రమే స్టాండర్డుగా తీసుకొని కోత విధించుటలో ప్రజలు చాలా యిబ్బందులకు గురి కావలసి వచ్చుచున్నది.

ఉదా:— ఒక యింటి వారికి నెలమొత్తాలుగా ప్రతినెల ఎక్కువ వాడకము అగుచూ, ఆగస్టు నెలలో మాత్రము గ్రామములో లేకన, మరి యితర కారణముల వలన, తక్కువ కరంటు వాడకము కావచ్చును. లేదా రీడింగు తీసుకొనుటకు వచ్చినప్పుడు తలుపు వేసి వున్నచో, వారు తలుపు వేసి వున్నట్లు ప్రాసుకొని చేస్తే 'మినిమమ్' యూనిట్లు క్రింద బిల్లు వంపుతారు. లేదా సదరు నెలలో పొరబాటున రీడింగు తక్కువ తీసుకు వెళ్లవచ్చును. అట్టి పరిస్థితులలో సదరు నెలను స్టాండర్డుగా తీసుకొని కోతను నిర్ణయించుట ప్రజలకు చాలా యిబ్బందికరమైన విషయము.

అటులగాక కోటాను విధించునప్పుడు సుమారు 3—4 నెలల కరంటు వాడకము యొక్క సరాసరిని స్టాండర్డుగా తీసుకొని సదరు సరాసరి వాడకము మీద కోటాను విధించవలసినదిగా కోరుచున్నాను. నెలలు గాక సంవత్సరముల నాడు విద్యుచ్ఛక్తి కోత విధించినపుడు గూడా 3—4 నెలల సరాసరి వాడకము మీద కోటా విధించినారు కాని యీపద్ధతియుయీ విధముగానెందుకు విధించిన రో కారణము తెలియుటలేదు.

కనుక 3—4 నెలల సరాసరి వాడకమును స్టాండర్డుగా తీసుకొని కోటాను విధించవలసినదిగా కోరుచున్నాను. అదియును గాక ఎవరికైననూ వివాహము మొదలగు సంకర్షన్స్ function కు గాను ప్రత్యేకమైన కోటాలను యిప్పించే ఏర్పాటు చేయవలసినదిగా ఎలక్ట్రిసిటీ బోర్డువారిని కోరుచున్నాను.

చీరాల) నేరెళ్ల మోహనరావు.

విన్నపం

అర్యా,

గాజులపల్లి ఊరుకు రైల్వేస్టేషనుకలదు. ఈ స్టేషన్‌కు దగ్గరగా మహానంది పోవుటకు ఒక ఫర్లాంగు దూరములో బస్సురూటు కలదు. కాని ప్రయాణికులకు అదిసౌకర్యము కలుగజేయుటలేదు. రైల్వే స్టేషనులో ప్రయాణికుల కొరకు బస్సులు వచ్చుటకు అవకాశమున్నది. కానిరావు, అందువల్ల ప్రయాణికులు గాజులపల్లిదిగకుండ నంద్యాల అనటకి 15 మైళ్ళ దూరము కలదు. అక్కడ దిగి మరల రు 2—00లు చార్జీపెట్టుకుని వెనుకకు వచ్చుచున్నారు. కావున యాత్రాస్థలమైన మహానందికి సౌకర్యము కలుగజేయుదురని ప్రభుత్వమువారికి విన్నవము.

(నంద్యాల) డి. రాజారావు

దినఫలం

26 10 1972 బుధవారం

శక సం. 1894 కార్తీక మాసం 3

నూతన వ్యవహారాలకు

అక్టోబరు 25 బుధవారం — ఉదయం గం 7— 7 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది.

26 గురువారం — తిథి మంచిది. రాత్రి గం 8—29 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు

అక్టోబరు 25 బుధవారం — ఉదయం గం 7— 57 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం సావకాశం (శుభయోగం మంచిది)

26 గురువారం — తిథి మంచిది. రాత్రి గం 8—29 వరకు నక్షత్రం మంచిది. (మృత్యుయోగం మంచిదికాదు(తరువాత మంచిదికాదు (కాలయోగం మంచిదికాదు

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించ వలెను)

మేషం— మీకు మున్ముందు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. అశ్విని నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృషభం:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం:— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్య కార్యాలు చేస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం:— రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన జపయాలను తెల్సుకొంటారు. విద్య కాలక్షేపాల్లో పాల్గొంటారు. మిత్రుల సహాయం లభిస్తుంది. ఆశ్లేషా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం:— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. బంధువులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఏకా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే జాగుంటుంది.

కన్య:— వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మిత్రుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. హస్త నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

తుల:— మీ కార్యక్రమాల్లో వ్యతిరేక పరిస్థితి ఏర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జయం కలిగి వడం తగదు. ఆరోగ్యం బాగుండదు. విశాఖా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం:— వృత్తివ్యాపారాల్లో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ప్రయాణం గల సందర్భాలు ఏర్పడతాయి. విద్య కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

ధనుస్సు:— మీరు అనుకోధెది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. దైవకార్యాలు నెరవేరతాయి. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం:— మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. శ్రవణ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కుంభం:— అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్తి వ్యవహారం బాగుంటాయి. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత అభిస్తుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

—మహేష్

ఆకాశవాణి

గురువారం, అక్టోబరు 26

హైదరాబాద్ ఎ

405.4 మీటర్లు

ఉ. 7—04 కార్యక్రమ వివరణ 7—30 సంస్కృత పరిచయం కాళిదాసు రఘువంశం పంచమసర కేశవసంతులు సరసింహశాస్త్రి 7—45 లలితసంగీతం 8—20 విజయవాడవారి 9—00 ప్రసారసమాప్తి.

మ. 12—05 వాద్యసంగీతం 1—10 చిత్రతీమ 1—30 గ్రామసుధ 1—59 వాతావరణ సూచన 2—10 ప్రసారసమాప్తి

సా. 5—30 ఆంధ్రోనీ మాట్యూస్,శంకర్ రావు: వయొలిన్, సితార్ 5—55 సుఖ సంసారం 6—25 ప్రసార విశేషాలు 6.30 బాలవిహార్ టప్పు టప్పు దీపావళి రూపకం 6—55 సేద్యసమాచారం 7—00 అనగ అనగ కథానిక 7—45 చిత్రతీమ8—00 స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యఘట్టాలు పైమన్ కమిషన్ బహిష్కరణ ప్రసంగం 8—15 లలిత సంగీతం: ఎమ్.పెరిందేవి 8—30 నిజామాబాద్, కుటుంబనియంత్రణ క్లినిక్‌పై రికార్డులతో కూర్చిన రూపకం 8—45 జానపద గేయాలు9—15 వాద్య సంగీతం 9—30 అఖిలభారత నాటకం 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు బి

217.4 మీటర్లు

ఉ. 6—40 ఈశ్వర అల్లాతేరేనామ్7.02 కార్యక్రమావళి 7—05 లలిత సంగీతం 7—30 ఫిల్మిగానే 8—10 చిత్రతీమ 9—00 అంతోనీ మాట్యూస్, శంకర్‌రావు వయొలిన్, సితార్ 9—30 ప్రసార సమాప్తి.

మ. 2—00 వాద్యసంగీతం 2—20 ఫిల్మిగానే 2—30 శాస్త్రీయ సంగీత్ 2—50 సినిగం సంగీత్ 3—02 ప్రసార సమాప్తి.

సా. 5—30 కర్ణాటక సంగీతం5—45 చిత్రతీమ 6—40 ఫిల్మిగానే 7—02 కార్యక్రమావళి 7—05హిందూస్థానీసంగీతం 7—20 భారత దర్శిని 7—50 వార్తాపఠనం 8—02 కార్యక్రమావళి 8—05 రాష్ట్రీయ గీత్ 8—25 శాస్త్రీయసంగీత్ 9—00 నైరంగ్ 9—30 అంతోనీ మాట్యూస్, శంకర్‌రావు:సితార్,వయొలిన్ 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 7—04 కార్యక్రమ విశేషాలు7—15 సంగీత శిక్షణ 7—45 సుబద్ర సంగీత్ 8—20 వేల్పూరి పీరుసాహెబ్ బ్రదర్స్ నాదస్వరం 9—04 ప్రసార సమాప్తి.

మ. 11—45 చిత్రతరంగిణి 12—05 హిరాబాయి బరోడేకర్ బర్‌కత్ ఆలీఖాన్ 1—10 పసిడిపంటలు 1—20 చిత్రతరంగిణి 1—30 వేల్పూరి పీరుసాహెబ్ బ్రదర్స్ నాదస్వరం 1—59 వాతావరణ సూచన 2—10 చిత్రతరంగిణి 2—30 ప్రసార సమాప్తి.

మ. 5—30 హైదరాబాద్‌వళి 5.55 సుఖసంసారం 6—15 స్థానిక ప్రకటనలు 6—20 గ్రామలక్ష్మి 6—45 చిత్రతరంగిణి 6—50 కబుర్లు 6—55 సేద్య సమాచారం 7—00 రసమాధురి 7—15 పంటసీమలు 7—45 యువభారతి క్రీడారంగ సమీక్ష 8—00 పురవేదిక 8—30 లలిత సంగీతం 9—30 అఖిల భారత నాటకం 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీటర్లు.

ఉ. 6—04 తుదిప్పాడల్‌గల్ 6—30 నేటి కార్యక్రమ వివరణ 6—30 సంగీతామృతం జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం 7—00 తమిల్‌మనం:ఇళై పాడల్‌గల్ ఎ. మరకతం 7—25 సంగీతమంజరి టె. బి. సుందరాంబాల్ 7—45 సేతురామన్, విశ్వలింగం 9—00 ప్రకటనలు 9—04 చిత్రగానం 9—30 ప్రసార సమాప్తి.

మ. 11—50 వాద్యసంగీతం 12—00 కార్యక్రమ వివరణ12—40 నాగలక్ష్మి లక్ష్మణన్:గాత్రం 12—30 మానిల శెయిదిగల్ 12—35 విరామ సంగీతం 12—50 పెల్లిళై పింజమూరి లక్ష్మి పి. కళింగరావు 1—00 ప్రకటనలు 1—04 చిత్రగానం 1—30 ఎ. ఆర్. కన్నన్ 1—55 వాతావరణ సూచన 2—10 వాద్యగోష్ఠి 2.30 నాగలక్ష్మి లక్ష్మణన్:గాత్రం 3—00 ప్రకటనలు3—04మెల్లిశై 3—30ప్రసారసమాప్తి.

సా. 5—00 ప్రకటనలు 5—04 కె. ఎస్. వేదనాయకి 6—05 కార్యక్రమవివరణ 6—20 మానిల శెయిదిగల్ 6—30వాద్య సంగీతం 6—45 చిత్రగానం 7—25 గ్రామీయకళై 7—30 వ్యవసాయదారులకు 8—00 ప్రకటనలు 8—04 టి. ఎ. హాలీ పరన్ వెణువు 9—30 నాటకోత్సవం 10—30 ఖిన్నిళై డి. కె. పట్టమ్మాల్ 11—00 ప్రకటనలు 11—04 వాతావరణం ప్రసార సమాప్తి.

మద్రాసు బి

211.3 మీటర్లు

ఉ. 7—04 విరామ సంగీతం 7—15 సుప్రభాత్ ఎవరె 7—45 భక్తిగీతాలు 8—20 ప్రసార సమాప్తి.

మ. 12—40 వాద్యసంగీతం 12—50 మద్రాస్ ఎవరె 1—00 కార్యక్రమ వివరణ 1—30 ప్రసార సమాప్తి.

సా. 6—05 మద్రాస్ ఎవరె 6—20 మహాభారతంలో ఆయ భారతంలో—25లంబరి 11—00 ప్రసార సమాప్తి.

మాఊరిసమస్య

ఉన్న హాస్టలుచాలదు.

దేవరకొండ తాలూకా వెనుకబడిన తాలూకా. దేవరకొండలో షెడ్యూల్డ్ తరగతి విద్యార్థులకి మాత్రమే హాస్టలు ఉంది. బాక్‌వర్డ్ తరగతి వారికి లేదు. ఉన్న షెడ్యూల్డ్ తరగతివారి హాస్టలులో కూ

రాష్ట్రభాష పరీక్షా ఫలితాలు

మద్రాసు, అక్టోబరు 24 : దక్షిణభారత హిందీ ప్రచారసభ(ఆంధ్రప్రాంతం)ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రభాష పరీక్షలో ఈ దిగువవిద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

మొదటి తరగతి:—

2688.

3007 88 294 306 25 26 446 71 96 559 93 640 97 733 90 805 12 22 76 922 23 61 68.

4053 81 93 102 06 14 69 73 310 87 418 27 28 29 45 71 73 75 522 25 57 59 85 804 50 90 91 909 29 65.

5025 74 108 209 39 53 58 67 97 378 408 511 673 754 835 61 63 68 928.

6014

రెండవ తరగతి:—

2562 64 నుంచి 68 70 నుంచి 73 75 నుంచి 81 83 84 85 88 89 90 92 నుంచి 98.

2601 03 నుంచి 08 16 17 18 22 23 25 26 31 32 35 37 38 40 42 44 45 46 50 53 54 56 57 59 63 65 66 67 74 76 నుంచి 87 89 90 91 93 నుంచి 99.

2700 04 06 07 09 11 15 నుంచి 20 22 నుంచి 25 30 నుంచి 35 37 42 44 47 54 57 నుంచి 60 63 65 67 69 74 75 76 80 83 84 85 90 91 92 94 97 98 99.

2801 నుంచి 06 08 10 13 15 17 18 20 21 23 నుంచి 34 36 నుంచి 39 43 నుంచి 48 50 52 నుంచి 56 58 నుంచి 61 63 64 66 67 75 76 79 నుంచి 85 87 89 92 నుంచి 95 97 98 99.

2900 01 04 08 నుంచి 16 18 19 23 24 27 30 నుంచి 42 51 56 60 62 64 69 70 73 75 77 78 79 81 84 86 88 90 93 94 96 97 98.

3001 02 03 06 నుంచి 10 13 నుంచి 16 21 27 నుంచి 30 32 నుంచి 35 40 43 48 నుంచి 52 54 నుంచి 59 61 నుంచి 64 66 67 68 71 నుంచి 74 76 80 82 నుంచి 86 89 నుంచి 92 94 95 98.

3100 నుంచి 04 06 12 16 19 20 22 25 26 27 29 నుంచి 37 39 41 42 45 47 50 నుంచి 53 57 59 నుంచి 72 75 నుంచి 80 82 83 85 నుంచి 93 95 96 97.

3200 నుంచి 04 06 నుంచి 09 11 14 నుంచి 18 20 21 22 24 నుంచి 29 31 32 33 36 నుంచి 40 45 నుంచి 48 50 నుంచి 53 58 59 60 62 63 64 68 నుంచి 72 74 77 నుంచి 83 86 87 90 92 93 96 నుంచి 99.

3300 నుంచి 05 08 11 నుంచి 14 16 18 19 20 27 28 32 35 37 38 40 43 45 47 49 50 52 55 56 57 65 66 69 70 72 73 75 78 81 82 85 87 నుంచి 91 94 95 97.

3400 01 02 04 05 18 19 21 23 27 28 29 31 33 34 39 40 42 48 నుంచి 53 64 నుంచి 67 69 72 74 79 80 81 83 84 86 88 89 95 97 98 99.

3500 02 03 05 06 07 09 నుంచి 15 17 నుంచి 22 24 25 26 32 నుంచి 35 39 41 నుంచి 49 52 54 నుంచి 58 60 నుంచి 75 77 78 80 నుంచి 83 85 నుంచి 88 90 91 92 95 97 98 99.

3600 02 08 నుంచి 13 15 నుంచి 19 21 22 23 25 26 28 30 33 34 35 37 38 39 41 44 నుంచి 47 50 51 52 54 60 61 63 67 69 71 72 74 75 77 నుంచి 82 84 85 89 94 96 96 98 99.

3700 01 03 నుంచి 07 09 నుంచి 23 25 26 29 31 32 34 నుంచి 42 44 45 46 51 52 53 56 నుంచి 63 65 67 74 నుంచి 76 78 నుంచి 89 91 నుంచి 99.

3802 03 04 06 07 08 10 13 14 15 17 19 20 23 25 28 29 31 32 34 35 37 38 39 41 43 నుంచి 56 58 60 నుంచి 64 66 67 68 70 71 75 79 80 81 83 84 85 87నుంచి94 96

3900 01 02 05 నుంచి 10 12 18 19 20 24 25 29 31 33 34 36 37 38 40 41 43 47 నుంచి 52 54 నుంచి 57 59 62 65 66 67 69 71 నుంచి 83 85 87 88 90 93 94 95 98 99.

4000 01 03 07 నుంచి 10 12 13 20 నుంచి 23 26 28 నుంచి 31 33 36 38 39 40 42 నుంచి 51 54 నుంచి 58 60 నుంచి 63 65 నుంచి 75 77 86 87 92 94 నుంచి 99.

4100 01 04 07 నుంచి 13 16 నుంచి 26 28 37 నుంచి 53 57 నుంచి 60 62 63 65 67 68 70 71 74 76 78 నుంచి 82 85 86 8 92 నుంచి 98

4200 నుంచి 04 06 నుంచి 10 16 17 18 21 నుంచి 24 26 27 28 31 32 33 35 38 39 40 44 46 47 52 53 54 57 60 నుంచి 63 65 68 71 72 73 75 76 78 79 81 నుంచి 95 98

4301 03 నుంచి 07 11 12 13 15 18 20 21 24 నుంచి 27 30 నుంచి 34 39 41 నుంచి 46 48 నుంచి 51 53 55 నుంచి 60 66 70 నుంచి 75 77 83 84 85 88 89 90 99.

4400 02 నుంచి 09 11 12 15 16 17 19 20 21 23 నుంచి 26 30 32 నుంచి 35 37 38 40 41 44 46 నుంచి 63 65 నుంచి 70 72 74 76 నుంచి 86 88 90 91 92 94 95 97 98 99

4500 02 04 05 06 08 నుంచి 11 16 నుంచి 19 21 23 24 26 నుంచి 29 31 32 34 నుంచి 37 40 నుంచి 50 52 నుంచి 55 60 61 63 నుంచి 73 75 77 నుంచి 80 82 83 84 86 నుంచి 97 99.

4600 నుంచి 15 17 నుంచి 21 23 32 35 36 37 39 41 42 46 48 49 50 52 53 55 56 59 61 నుంచి 65 67 నుంచి 70 72 73 74 76 77 80 నుంచి 87 89 నుంచి 93 95 నుంచి 99

4700 06 07 14 16 17 18 20 నుంచి 46 53 55 నుంచి 59 61 62 64 65 66 68 నుంచి 71 73 నుంచి 78 80 నుంచి 83 88 నుంచి 91 93 నుంచి 99

4800 నుంచి 03 05 నుంచి 12 14 15 18 నుంచి 23 26 28 30 32 36 నుంచి 40 42 నుంచి 48 55 57 నుంచి 60 62 నుంచి 69 71 73 75 76 79 నుంచి 84 87 88 89 92 నుంచి 95.

4901 నుంచి 04 06 10 14 15 17 18 20 నుంచి 26 28 30 నుంచి 38 40 41 43 నుంచి 46 49 నుంచి 52 59 60 72 74 75 78 79 82 నుంచి 85 89 నుంచి 92 96 98.

5000 01 02 04 నుంచి 24 27 28 29 32 33 34 37 39 40 42 43 45 47 నుంచి 52 54 55 59 61 63 68 నుంచి 73 75 నుంచి 79 81 నుంచి 99

5100 01 02 04 07 09 10 13 నుంచి 29 31 32 33 35 నుంచి 42 44 47 నుంచి 52 54 56 57 58 62 63 66 67 68 71 72 74 75 78 82 83 88 91 94 95 96.

5200 02 04 నుంచి 08 14 15 18 19 21 25 నుంచి 28 31 35 నుంచి 38 40 నుంచి 49 52 54 55 57 59 నుంచి 66 68 69 71 72 73 75 78 నుంచి 82 84 85 88 నుంచి 96 98 99.

5300 02 03 05 నుంచి 14 17 19 20 23 నుంచి 26 28 31 34 37 42 43 45 47 నుంచి 52 54 55 59 60 62 నుంచి 69 71 74 నుంచి 77 80 82 నుంచి 88 91 95 నుంచి 99.

5400 02 నుంచి 07 09 నుంచి 13 15 16 19 23 24 27 28 30 నుంచి 38 40 41 44 45 46 51 52 58 60 63 64 65 68 73 74 76 నుంచి 82 84 నుంచి 92.

5502 నుంచి 06 08 09 10 13 14 17 20 22 నుంచి 25 29 నుంచి 36 38 41 42 4749 51 55 56 59 60 62 నుంచి 67 69 70 72 నుంచి 88 90 నుంచి 96 98 99.

5600 02 03 05 నుంచి 10 12 నుంచి 15 17 19 21 22 23 25 26 27 29 31 35 నుంచి 41 43 నుంచి 65 69 70 72 74 నుంచి 78 80 82 నుంచి 88 90 నుంచి 97

5700 03 నుంచి 07 11 12 13 15 20 21 23 24 25 29 నుంచి 33 37 38 39 42 45 47 49 50 52 55 నుంచి 65 68 71 75 76 77 82 83 84 86 నుంచి 89 91 92.

5800 02 నుంచి 07 09 నుంచి 13 15 17 19 నుంచి 25 27 28 30 31 32 34 38 41 43 44 45 47 4849 51 52 53 55 నుంచి 60 62 64 67 69 71 72 73 75 76 77 79 83 87 88 91 94 నుంచి 99.

5900 02 03 07 నుంచి 11 13 నుంచి 17 21 22 23 25 31 35 36 37 40 43 46 47 49 50 51 53 56 59 నుంచి 77 80 81 82 87 88 89 94.

6000 నుంచి 04 07 11 12 16 నుంచి 30 32 నుంచి 37 39 41 42 45 49 నుంచి 52 54 55 63 నుంచి 68 70 71 73 76 84 నుంచి 87 93 నుంచి 99

6100 01 02 05 07 08 10 నుంచి 20 22 23 26 27 29 30 35 36 37 39 40 42 46 47 48 50 51.

రాష్ట్రం మొత్తం మీద మొదటివారుగా శ్రీ గుబ్బల రామమోహనరావు (3471), రెండవవారుగా ఎం. సుబ్బలక్ష్మి (5074) మూడవ వారుగా నీలం రవిశంకర్ (4387) ఉత్తీర్ణులైనారు.

ప్రతి తాలూకా కేంద్రంలోను స్త్రీసంక్షేమ సహకార సంఘం

ఏలూరు,అక్టోబరు. 22: రాష్ట్రంలో బలహీన వర్గాల సంక్షేమం, ఉపాధికల్పన నిమిత్తం సహకార సంఘాల ద్వారా వాణిజ్య బ్యాంకుల సహకారంతో నాలుగు కోట్ల రూపాయలు ఈ సంవత్సరం వెచ్చింపబడుతుంది. ప్రధానంగా బలహీన వర్గాల అనాథ స్త్రీలకు ఉపాధి కల్పించేందుకుగాను ప్రతితాలూకా కేంద్రంలోను స్త్రీ సంక్షేమ సహకారసంఘాలు నెలకొల్పబడతాయి అని సహకార శాఖామంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ఇచ్చట స్త్రీ సంక్షేమ సహకార సంఘాన్ని ప్రారంభిస్తూ వెల్లడించారు.

ఈ సంఘాల ద్వారా బుణాలు, సబ్సిడీల రూపంలో వివిధ రకాల చేతివృత్తులలో బ్రతుకదలచిన అనాథ స్త్రీలకు సహాయం అందజేయటానికి నిశ్చయించారు. అయితే ఇట్టి సహాయం జరుగుబాటు కలవారికైనా నిజమైన అనాథలకే అందేవిధంగాను, ఈ సంఘాలు సమర్థంగా నిర్వహింపబడే విధంగాను చూడవలసిన బాధ్యత ఆయా సంఘాల డైరెక్టర్ల మీదనే ఉన్నదని గ్రహించాలని ఆయన కోరారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. ఆర్. గోవిందరాజన్ అధ్యక్షత వహించిన ఈ సభలో బలహీన వర్గాలకు చెందిన 12 మంది మహిళలకు ఉపాధి కల్పన నిమిత్తం సహకార శాఖామంత్రి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

కలక్టరు ప్రసంగిస్తూ జిల్లాలో ఇప్పటికే వివిధ వృత్తులలో కడు పేదవర్గాల ప్రజలకోసం 15 సహకార సంఘాలు ఏర్పరచారని ఈ సంవత్సరాంతంలోగా మరో 20 నెలకొల్పబడతాయని తెలిపారు.సంఘ సభ్యులకు 75 శాతం ఋణం బ్యాంకులిస్తున్నాయని మిగతా 25 శాతం ప్రభుత్వమే భరిస్తున్నదని, అయితే ఋణగ్రహీతలు వాటి చెల్లింపు విషయంలో శ్రద్ధ వహించకపోతే ఈ పథకం అర్థాంతరంగా ఆగిపోయి, మిగతా సభ్యులకు ఉపకరించని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షురాలు కుమారి కళావతి కూడ ప్రసంగించారు. శ్రీ డి. సత్యనారాయణ మూర్తి వందన సమర్పణ చేశారు.

మంత్రి శ్రీ సుబ్బారావు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ పట్టాభిరామారావు, శ్రీ మాగంటి రాఘవేంద్రరావుల చిత్రపటాలను ఆవిష్కరించారు. (స్వ.వి)

—o:o—

అధిక వర్షాలు :

సామర్లకోట సమితి గ్రామాలలో రు. 62 లక్షల మేరకు నష్టం

కాకినాడ, అక్టోబరు 24: ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల ఒక్క సామర్లకోట సమితి ప్రాంతంలోనే 62 లక్షల రూపాయలమేరకు నష్టం వాటిల్లిందని 42 వేల ఎకరాలలో వరి, వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయని సంచార వియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ సిహెచ్. వెంకటరత్నం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కమ్యూనికేషన్లు మామూలు స్థితికి రావడానికి రు. 15 లక్షలు కావలసి ఉంటుందన్నారు. మైనరు యిరిగేషను బావులకు, మంచి నీటి బావులకు గండ్లు పడినాయని అన్నారు. బిక్కవోలు డ్రెయిన్‌కు 12 గండ్లు పడినాయని పేర్కొన్నారు.

వరద బాధితులకు, దెబ్బతిన్న యింటి వారికి నూరు రూపాయల చొప్పున మంజూరు చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. రాబి పంట కాలానికి గోదావరి జలాలు విడుదల చేయవలసిందిగాను 75 శాతం సబ్సిడీ ప్రాతిపదికపై విత్తనాలు, తెగుళ్లు నివారణ మందులు యివ్వవలసిందిగాను కోరారు.

శ్రీ వెంకటరత్నం గ్రామాల వెంట పర్యటించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వి. సోమరాజు ఆయనతో పర్యటనలో పాల్గొన్నారు. (స్వ.వి)

నవంబర్‌లో తెలికుల మహాసభలు

పెద్దాపురం, అక్టోబరు. 22: ప్రదేశ్ తెలికుల సంఘం మహాసభలు నవంబరు నెల 11, 12 తేదీలలో కాకినాడలోని శ్రీ సూర్యకళామందిరంలో జరుగుతాయని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ షుమ్మాద్ ఖస్మాయిల్ ఈ మహాసభలకు అధ్యక్షత వహిస్తారని, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ముండ్రి వెంకట కృష్ణారావు సభలను ప్రారంభిస్తారని, సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల సంఘాధ్యక్షులు శ్రీ తులాబందుల నాగేశ్వరరావు సభ్యుల మహాసభలలో పాల్గొంటారని ప్రదేశ్ తెలికుల సంఘాధ్యక్షులు శ్రీ గొట్టిపల్లి అయ్యన్న తెలియజేస్తున్నారు.

ఇటీవల గుంటూరు జిల్లా దుర్భిక్ష సమావేశంలో కలెక్టర్ శ్రీ కె. జయభారతరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం. రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎ. కృష్ణస్వామి, పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. వెంగళరెడ్డి గార్లను చిత్రంలో చూడవచ్చు.

బందరు రేవు ద్వారా ఎగుమతి దిగుమతులు

బందరు, అక్టోబరు 24 : ఒక్కొక్కటి వేయి టన్నుల వాహకశక్తి గల 25 నావలు వచ్చిన తరువాత బందరు రేవు ద్వారా వాణిజ్యం పునరుద్ధరింపబడుతుందని రాష్ట్ర రేవు అధికారి (కాకినాడ)క్యాప్టెన్ సత్యానందం, యిక్కడ పేర్కొన్నారు. ఒక్కొక్కటి 12 లక్షల రూపాయల ఖరీదు గల ఈ నావలకు ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని నాలుగు నెలలలో రానున్నాయని కూడా పేర్కొన్నారు. నావల యజమానులు, ఏజెంటులు, స్టెవెడోర్స్, వాణిజ్య పరులు మొదలయినవారుకలసికట్టుగా సమన్వయంతో పని చేస్తే రేవు తప్పక అభివృద్ధిలోకి రాగలదన్నారు.

రోటరీ క్లబ్ వారి సమావేశంలో ఆయన ప్రసంగించారు.

క్లబ్ అధ్యక్షుడు డా. ఎం. సుబ్బారావు స్వాగతం చెప్పారు.

శ్రీ ఎం. జగన్నాథరావు అతిథిని పరిచయం చేశారు.

బందరు రేవు నుండి ఎగుమతులకు కొరత లేదని శ్రీ సత్యానందం పేర్కొన్నారు. తవుడు, వేరుశనగ పిండి, ఆముదం పిండి వగైరాలు, ఎగుమతి చేయవచ్చునన్నారు. రాక్ ఫాస్ఫేటు, సల్ఫర్, ఎరువుల మొదలయినవి దిగుమతి చేసుకోవచ్చునన్నారు.

రెండు లక్షల టన్నుల మేరకు ప్రస్తుతం ఈ రేవు ద్వారా వీటి వాణిజ్యాన్ని సాగించవచ్చు. అప్రోచ్ ఛానల్‌కు స్థిరత్వం వచ్చిన తరువాత సులువు అయిదు లక్షల టన్నుల మేరకు వాణిజ్యం పెంచుకోవచ్చు.

"స్లిప్ స్ప్రెడ్స్" పని పూర్తి అయితే రేవు అభివృద్ధి కార్యక్రమంలో మొదటి దశ పూర్తి అవుతుంది.

ఇది 1973—74 నాటికి పూర్తి కాగలదనుకుంటున్నారు. ఈ రేవు అభివృద్ధికి నాలుగవ ప్రణాళిక కాలంలో కేంద్రం కేటాయించిన రు 184 లక్షలనుంచి మొదటి దశ కార్యక్రమానికి అయే ఖర్చు చేస్తారు. అది దాదాపు 50 లక్షల మేరకు ఉంటుంది.

బందరు రేవు ఎగుమతి దిగుమతుల విషయం శ్రీ సత్యానందం వివరించారు. శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

—o:o—

రాబడి పన్ను కట్టేవారికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

విజయవాడ, అక్టోబరు 24 : "ఆదాయం పన్నుల పరిధి విస్తృతమై ంది. వ్యవసాయ సంపదపై కూడా ఇది విధింపబడటంతో పన్నులు కట్టేవారు వసూలు చేసే వారు తారసపడే సందర్భాలు ఎక్కువైనాయి" అని విజయవాడ ఇన్‌కంటాక్సు అధికారి శ్రీ ఎస్. సుబ్రమణ్యన్ యిటీవల రూరల్ లయన్సు క్లబ్ వారి సమావేశంలో వివరించారు.

"మరణానంతరం కూడా నిశ్చితంగా వెంటాడేది ఆదాయం పన్ను. అయితే పన్నులు కట్టేవారు తమ ఆదాయ వ్యయాల వివరాలను అందజేయటంలో యిదివరకటి కష్టం ఇనాళ లేదు.మేము వారికి పత్రాలు పూర్తి చేయటం దగ్గర్నించి చేసిపెట్టే పథకం ఒకటి అమలులో ఉంది. ఇబ్బంది ఉంటే మా కార్యాలయానికి రండి" అయిన కొత్త పథకాన్ని వివరించారు. లయన్సు రూరల్ క్లబ్ అధ్యక్షులు శ్రీ పి. చెన్నకేశవలు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ సామిత్రి వందన సమర్పణ చేశారు.

—o:o—

కైకలూరు తాలూకా ఎస్. జి. వో ల సంఘం

కైకలూరు, అక్టోబరు 24 : కైకలూరు తాలూకా ఎస్. జి. ఒ. సంఘానికి ఈ క్రింది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ ఆర్. సుబ్బారావు, ఉపాధ్యక్షులు : శ్రీ బి. వెంకటరత్నం, శ్రీ బి.ఎస్. ప్రకాశరావు, కార్యదర్శి : శ్రీ పి. సత్యనారాయణమూర్తి, సంయుక్త కార్యదర్శులు : శ్రీ కె. పాండురంగారావు, శ్రీ జి. వీరాస్వామి. కోశాధికారి : శ్రీ యస్వి. రంగారావు, డిస్ట్రిక్టు కౌన్సిలర్సుగా : శ్రీయుతులు పి. ఎస్. వి. ప్రసాదరావు, ఎం. నాగేశ్వరరావు.

—o:o—

చీరాల, అక్టోబరు 24: ప్రముఖకార్మిక నాయకులు పల్లయ్య లింగం మృతికి స్థానిక ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఉద్యోగులు సంతాపం ప్రకటించారు. సంతాపసభ శ్రీ డొక్కా చిన వెంకయ్య అధ్యక్షతన జరిగింది.

యువజన కార్యక్రమ వారం

అమలాపురం, అక్టోబరు 24 : స్థానిక రోటరీ క్లబ్ వారు "యువజన కార్యక్రమాల వారము" సందర్భంలో సమావేశం జరిపారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంటు శ్రీ జె. వి. ఎస్. ఎస్. భానో అధ్యక్షత వహించారు. జిల్లా రోటరాక్టు కమిటీ చెయిర్మన్ శ్రీ జి. ఎస్. కె. ఆర్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

శ్రీ జె. వి. ఎస్. ఎస్. భానో ముఖ్య అతిథులకు మిగిలిన సభ్యులకు స్వాగతము పలికారు. డాక్టరు మంధా సుబ్బారావు ముఖ్య అతిథులైన ఆర్యాను సభికులకు ఎరుక పరిచారు.

శ్రీ ఆర్యా మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఇప్పుడు యువతరాలకు ఎక్కువ అవకాశములు యున్నవి. వారు తోటి మానవులకు ఇతోధిక సేవ చేయాలని కోరారు.

శ్రీ బి. వై. సోమయాజులను గౌరవించారు.

శ్రీ ఆర్యా ఈ క్లబ్బువారు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు వంచారు.

గ్రామోద్యోగుల సమ్మె విరమణకై మున్సబ్‌ల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 24 : ఈ నెల 20వ తేదిన ఆంధ్రరాష్ట్ర హెడ్‌మన్‌ల అసోసియేషన్‌వారు శ్రీ పి.అంకమ్మచౌదరిఅధ్యక్షతన సమావేశమై సంఘ ఆదేశాలను అనుసరించి సమ్మెలో పాల్గొనని మునసబ్‌లను నౌకర్‌లను అభినందిస్తూ తీర్మానించారు.

అదే తీర్మానంలో వారు యింత వరకు సమ్మెలో పాల్గొన్న వారిని విరమించుకోవాలని కూడా కోరారు.

ముఖ్యమంత్రికి యిచ్చిన వినతి పత్రంపై చర్చించి ఆయనను కలుసుకునే నిమిత్తం ఒక సబ్ కమిటీని వేస్తూ తీర్మానించారు.

పత్రికలలో గ్రామోద్యోగుల సంఘప్రధాన కార్యదర్శి తత్సంఘంలోని యితరులు యిచ్చిన ప్రకటనలను ఖండిస్తూ వీరొక తీర్మానం చేశారు.

—o:o—

అడంగలు తయారీకి పశ్చిమగోదావరిలో కృషి

నరసాపురం, అక్టోబరు 24: పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామాలకు అతిముఖ్యమైన ప్రాథమిక ఆధారమైన నెం. 2 'అడంగల' తహశీలుదారు, వారిసిబ్బంది గ్రామాల వెంటబడి కరణాలచే 1382 ఫసలి అడంగలు నిర్బంధంగా వ్రాయించటానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రభుత్వ ఆదేశం ప్రకారం 'అడంగల' సబ్ కలక్టరు ఆదీనంలో యుండాలని, తహశీలుదారు ఆదీనంలో యున్నందున లెక్కలు తారుమారవటమే గాక, భూ సంక్రమణలకు ప్రతిబంధకములు ఏర్పడగలవని నరసాపురం తాలూకా గ్రామోద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు, ప్రచారక కార్యదర్శి శ్రీ జి. వి. బి. కృష్ణమూర్తిలు విలేఖర్లతోగోష్ఠిలోపేర్కొన్నారు.

అధికారులు జరుపుతున్న న్యాయ విరుద్ధ చర్యలకు గ్రామోద్యోగులు లోనుగావలదని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం పరిష్కరించేంత వరకు జిల్లాలో ఉద్యమం ఉపసంహరించేది లేదని తెలియజేశారు.

ఈ తాలూకాలో 89 గ్రామాలలో గల 594 గ్రామోద్యోగులకు 459 మంది సమ్మె చేస్తున్నారు. (స్వ. వి.)

పశ్చిమ గోదావరిలో రు 3 కోట్లు తక్కావీబుణాలు

ఏలూరు, అక్టోబరు 24: రాబీపంట క్రాప్ కార్యక్రమం విజయవంతం కాగలందులకై పశ్చిమ గోదావరి జిల్లా రైతులకు రు. 3 కోట్లు బ్యాంకుల నుండి తక్కావీ ఋణాల రూపంలో అందజేయబడతాయని జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. జి. రాజన్ వెల్లడించారు. బలహీన వర్గాల సహకార సంఘాల కార్యక్రమాలకు మరింతగా దోహదం చేసే నిమిత్తం పాల కేంద్రాల అభివృద్ధి పంపింగ్ స్కీముల కొరకై రు. 5 కోట్ల రూపాయలతో ప్రణాళిక తయారు చేయబడిందన్నారు.

జిల్లా స్థాయి బ్యాంకుల సమన్వయ, సమీక్షా సమితి కలెక్టరు చైర్మన్‌గా, బ్యాంకులు మరియు ఇతర శాఖల ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటైంది. రిజర్వు బ్యాంకు ప్రతినిధిగా శ్రీ ధన్వంతరవ్ కూడా ఇందు పాల్గొన్నారు.

ఎరువుల వర్తకుల, వ్యవసాయాధికారుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కలెక్టరు టోకు ఎరువుల వర్తకుల సహకారంతో మాత్రమే రాబీ పంట క్రాప్ కార్యక్రమం విజయవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమం అమలు నిమిత్తం ఒక లక్ష టన్నుల ఎరువులు అవసరమవుతాయన్నారు.

సైదేటు వర్తకుల ద్వారా ఎరువులను దిగుమతి చేసుకుని వాటిని రైతులకు చిల్లర వర్తకుల ద్వారా సరఫరా చేయుటకు ఈ సమావేశంలో నిర్ణయించబడింది. బ్లాకులలో పర్మిట్లపై కంట్రోలు రేట్లకు రైతులకు సంపిణీ చేసే నిమిత్తం, తమ ఎరువుల నిల్వలను కలెక్టరుకి అప్పగించేందుకు సైదేటు డీలర్లు అంగీకరించారు. (స్వ.వి)

—o:o—

ఏలూరు—బుట్టాయగూడెం బస్సు సర్వీసు

ఏలూరు, అక్టోబరు 24: రోడ్డురవాణా సంస్థవారు ఏలూరు నుండి బుట్టాయగూడెంకు బస్సు సర్వీసును 26వ తేదినుండి ప్రారంభిస్తారు. నాటి సాయంత్రం 4 గంటలకు బుట్టాయగూడెం వద్ద జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ బస్సులు తడికల పూడి, కామవరపుకోట, జంగారెడ్డి గూడెంల ద్వారా నడుస్తాయి.

ఏలూరులో ఉదయం 8.30 గంటలకు బయలుదేరిన బస్సు బుట్టాయగూడెం 10.40 గంటలకు చేరుతుంది. సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరిన బస్సు 7.50 గంటలకు చేరుతుంది.

బుట్టాయగూడెంలో ఉదయం 5.30 గంటలకు,11.00 గంటలకు బస్సులు బయలుదేరుతాయి. ఏలూరు—బుట్టాయగూడెంల మధ్య దూరం 65 కి. మీ. బస్సు చార్జి రు. 2.70.

ఇండ్లపన్ను విధానంపై అమలాపురంలో నిరసన

అమలాపురం, అక్టోబరు 24: అమలాపురం పట్టణ ప్రజలు, జనసంఘ్ వారి ఆధ్వర్యాన గాంధి బొమ్మవద్ద ఇండ్ల విలువపై పన్నులు విధించుటకు వ్యతిరేకించుచూ అధిక ధరలకు నిరసన తెలుపుటకు సభ జరిపారు. సభకు శ్రీ పి. ఎస్. ఎస్. రామారావు అధ్యక్షత వహించారు. సభలో పురజనులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. సర్వశ్రీ కల్వకొలను కృష్ణమూర్తి, శ్రీ పాద శరత్‌చంద్రమువులి, శ్రీ కూచిమంచి వెంకటరత్నం గొర్తి సూర్యనారాయణ, కె. వి. రామయ్య, చింతపల్లి కృష్ణమూర్తి, వారణాశి సూర్యనారాయణ ఈ సందర్భమున మాట్లాడారు.

మునిసిపాలిటీలోని ఇండ్లపై ఇండ్ల విలువను బట్టి ప్రభుత్వము విధించుచున్న పన్నుల విధానమునకు తీవ్ర నిరసన తెలుపుచూ పాత విధానమే కొనసాగించవలెనని కోరుతూ తీర్మానించారు.

ఆకాశమును అంటుచున్న నిత్యావసర సరకుల ధరలు పట్ల తీవ్ర ఆందోళన తెలుపుచూ కోనసీమలో ప్రభుత్వ గిడ్డంగులను స్థాపించి బియ్యము, పంచదార మొదలగు సరకులను చౌకడిపోల ద్వారా ప్రజలకు అందజేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ కొత్తూరి రాజేశ్వరరావు వందన సమర్పణ గావించారు. (స్వ.వి)

అమలాపురంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల ప్రదర్శన

అమలాపురం, అక్టోబరు 24 : అమలాపురం శ్రాంచి వారి ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనమును, ఫిలిం ప్రదర్శనమును జరిపారు. ఈ ప్రదర్శనకు శ్రీ వడింపల్లి రామభద్రరాజు ప్రారంభోత్సవము చేశారు. ఈ సందర్భములో జరిగిన సభకు ముమ్మడివరం పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. బి. చిరంజీవి బాబు అధ్యక్షత వహించారు.

ప్రదర్శనమును ప్రారంభిస్తూ శ్రీ రామభద్రరాజు గాంధిగారి ఆశయములలో గ్రామస్థాయిలో గ్రామములను ఉద్ధరించుటకు వృత్తి, విద్య, ఆర్థిక స్వాతంత్ర పెంపొందించుటకు ఖాదీ మొట్ట మొదటి స్థానము ఆలంకరించినదనియు, ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కలిగి, బక్యతతో మెలగాలని కోరారు.

శ్రీ చిరంజీవిబాబు ప్రసంగించారు.

శ్రీ గారపాటి లక్ష్మణరావుకూడా ఈ సందర్భములో మాట్లాడారు.

సంస్థ మేనేజరు శ్రీ జి. రామారావు స్వాగతము పలికారు.

శ్రీ కందుకూరి కృష్ణ వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - ప్రజాపనుల శాఖ

కృష్ణా గోదావరి డెల్టా డ్రెయినేజి స్కీము

టెండరు ప్రకటన నెం. 1192M తేది 9—10—72

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు, రిజిస్టరు చేయబడిన క్లాసు 1, 2, 3 కాంట్రాక్టర్ల నుండియు, మరియు ప్రసిద్ధి చెందిన కాంట్రాక్టు చేయు ప్రముఖ సంస్థలనుండియు సీలు చేయబడిన వేరు వేరు టెండరు మూసరిత్రెండింగు ఇంజనీరు, ప్రజాపనులశాఖ, స్పెషల్ డ్రెయినేజి సర్కిల్, విజయవాడ—2 వారికి, విజయవాడలో నున్న వారి కార్యాలయములో 28—11—72 తేదీ సాయంత్రము 3—30 గంటలవరకు తీసుకొనబడును. మరియు అదే రోజున సాయంత్రము 4—00 గంటలకు సదరు టెండరు మూసరింగ్ టెండరింగు ఇంజనీరు వారిచే తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరములు	ప్రథమ ధరావతు సొమ్ము	టెండరు పత్రముల వెల	టెండరు పత్రము అమ్మకపు తేదీ	టెండరు పారం ధర అమ్మకపు సమయపు తేదీ
I.	కృష్ణా జిల్లా, గుడివాడ, కైకలూరు తాలూకాలలోనున్న పోలాకాల మురుగు కాలువల అభివృద్ధి చేయుటకు.				
1.	రీచి కి.మీ. 0.0 నుండి (—) 1.4 కి. మీ వరకు.	రూ. 4490	5 అన్నాం	రూ. పైసలు 10—30	
2.	రీచి కి. మీ. 0.0 నుండి 3.2 కి. మీ వరకు.	8440	„	„	10—30
3.	రీచి కి. మీ 3.2 నుండి 6.4 కి. మీ. వరకు	8050	„	„	10—30
4.	రీచి కి. మీ. 6.4 నుండి 10.4 కి. మీ. వరకు	7580	„	„	10—30
5.	రీచి కి. మీ 10.4 నుండి 17.6 కి. మీ వరకు.	9040	„	„	10—30
6.	రీచి కి. మీ 17.6 నుండి 20.6 కి. మీ వరకు.	8310	„	„	10—30
II.	కృష్ణా జిల్లా, గుడివాడ తాలూకాలోనున్న కొమురవోలు మురుగు కాలువను (పోలాకాల డ్రెయినుయొక్క పీడర

5 వ క్లాసు నుంచే ఇంగ్లీషు బోధన

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: 1972—73 నుంచి మూడు, నాలుగు తరగతులలో ఇంగ్లీషు బోధన నిలిపివేయాలని, ఆ విధంగా మిగిలిన కాలాన్ని తెలుగేతర మాతృభాష గల పిల్లల మాతృభాషా జ్ఞానాన్ని పటిష్టం చేయడానికి వినియోగించాలని రాష్ట్రప్రభుత్వము ఆదేశించింది. ఇంగ్లీషు బోధనను అయిదవ తరగతికి మార్చడం జరుగుతుంది. హిందీ బోధన ఎనిమిదవ తరగతికి మారుతుంది.

ఇంగ్లీషు బోధనను మూడవ తరగతి నుంచి ఆయిదవ తరగతికి మార్చడంవల్ల ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉన్న 5 సంవత్సరాల లోయర్ ప్రైమరీ విద్య, మూడు సంవత్సరాల అప్పర్ ప్రైమరీ విద్య, 4 సంవత్సరాల లోయర్ ప్రైమరీ విద్య, 3 సంవత్సరాల అప్పర్ ప్రైమరీ విద్యగా మారుతుంది.

సినిమా ప్రకటనలు

తప్పక చూడండి !

14 కృష్ణ సమేత ఇంద్రుడు చంద్రుడు నక్కలు పండంటి కాపురం

పటమట...దుర్గా మహాల్‌లో 125 వ రోజు శుభశ్రీ వారి మానవుడు - దానవుడు

కోటేశ్వరరావు, శారద

కడుపుబ్బనవ్వించే సన్నివేశాలు గలచిత్రం! చూసి ఆనందించండి! మాతృమూర్తి

ఊరి దేవుడా! ఈ దేశంలో బ్రతకటానికి దారి లేదు - చావటానికైనా స్వతంత్రంలేదు ఇదిఉపయోజకుని అఘాయిత్యం! బ్రతికి బాగు చేయాలి గాని - చచ్చి సాధించే దేమిటి? యువ సర్వోదయం సమాధానం!



పాపం 'పసివాడి'

ప్రత్యేక విమాన పర్యటన

మీ నగరి పర్యటనకు విచ్చేయు 'పసివాడి'ని ఈ క్రింది వేళ్ల మేరలలో ఆశీర్వదించి కోరుతున్నాము

నేడే

ఏలూరు	9 గం.ల నుండి 9.30 వరకు
రాజమండ్రి	10.15 గం. నుండి 10.45 గం. వరకు
కాకినాడ	11.15 గం. నుండి 11.45 గం. వరకు
విశాఖపట్నం	3 గం. నుండి 4 గం. వరకు

రేపే

విజయవాడ	9 గం.ల నుండి 10 గం.ల వరకు
గుంటూరు	10.30 గం.ల నుండి 11 గం.ల
తెనాలి	11.15 గం.ల నుండి 11.45 గం.
ఒంగోలు	1 గం. నుండి 1.30 గం.ల వరకు
నెల్లూరు	3 గం. నుండి 3.30 గం. వరకు

పిట్టల్లో

లక్ష్మీ కంబైన్స్, లక్ష్మీ ఫిలింస్, శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

అధికోత్పత్తి సాధనకు కృషి: ఖాదిల్కర్ ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24: సమస్యల పరిష్కారానికి పెద్ద కార్మిక సంఘాలన్నింటిని ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేందుకు వీలైన ఫ్యూహాన్ని కార్మికవర్గం అవలంబించాలని కేంద్ర కార్మిక, పునరావాస శాఖా మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ సూచించారు.

మొన్న సాయంత్రం గ్రీన్‌లాండ్స్‌లో ఏర్పాటైన ఒక సమావేశంలో శ్రీ ఖాదిల్కర్ ప్రసంగించారు. యజమానులు తమ సంస్థల నిర్వహణ స్థితిగతులను మెరుగుపరచుకొనడానికి ప్రయత్నిస్తున్నారని, కార్మిక సంఘాలు కూడా ఉత్పత్తికి దోహదం చేసే పద్ధతులను అవలంబించాలని ఆయన కోరారు.

సాధ్యమయినచోట కార్మికుల సహకారంతో పరిశ్రమలు వారానికి ఏడు రోజులు ఎరపనా పనిచేయాలని, 7 రోజుల పనికి పరిశ్రమలు సిద్ధపడితే, అరింట ఒక వంతు అధికంగా ఉపాధి అవకాశాలు కల్పించబడగలవని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

యజమానులు, కార్మికులు పూర్తి బాధ్యతతో సమానంగా పాలుపంచుకొనే వ్యవస్థ ఏర్పాటు కావాలని ఆయన సూచించారు.

రాష్ట్రకార్మికమంత్రి శ్రీ అంజయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ, రాష్ట్రాల్లో కార్మిక శాఖలకు పాలనా యంత్రాంగాన్ని విస్తృతంచేయవలసిన ఆవశ్యకతపై ముఖ్యమంత్రులకు నచ్చచెప్పాలని కేంద్ర మంత్రిని కోరారు. అన్ని కార్మిక సంఘాలకు సంయుక్త మండలి ఏర్పాటు చేసే సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించగలదని ఆయన చెప్పారు.

శ్రీయుతులు జి. వెంకటస్వామి (ఎం.పి.) ఎ. పి. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జె. సత్యనారాయణ, టి. గోవిందసింగ్, హింద్ మజదూర్ సభ ఉపాధ్యక్షుడు రాఘవేంద్రరావు (వభృతులు ఈ సభలో ప్రసంగించారు.

సమాజంపట్ల బాధ్యత

రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల మండలి ఆధ్వర్యాన ఏర్పాటైన పరిశోధక బృందం సమావేశానికి నిన్న ఉదయం మంత్రి శ్రీ ఖాదిల్కర్ ప్రారంభోత్సవం చేస్తూ, ప్రభుత్వ, ప్రయివేటు రంగాల నిర్వాహకులు, కార్మిక వర్గంవారు సమాజం పట్ల బాధ్యతాయుతమైన వైఖరిని అవలంబించినచో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల ఉత్పత్తి స్థాయికి చేరుకోలేదని అన్నారు.

ఈ సభకు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ అంజయ్య అధ్యక్షత వహించారు.

గాంధిజీ ప్రబోధించిన ధర్మకర్తృత్వ లక్ష్యమే ఇప్పుడు సాంఘిక బాధ్యతగా పేర్కొనబడిందని, కార్మిక వర్గాలలోను యజమానులలోను కూడా ఈ ఆశయం పెంపొందాలని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

ప్రభుత్వరంగం పరిశ్రమను విమర్శించడం తేలిక కావచ్చునని ఆయన పేర్కొంటూ ప్రయివేటురంగం పరిశ్రమలు తమ వ్యవహారాలన్నింటిని పబ్లిక్ అకౌంట్స్ కమిటీలాంటి సంఘాల ముందు పెట్టడానికిలంగీకరిస్తాయా?

అని ప్రశ్నించారు. ప్రయివేటురంగం పరిశ్రమలకు స్వేచ్ఛ కలదని, వారికి బాధ్యత కూడా కలదని ఆయన అన్నారు. ఆర్థిక లక్ష్యాల సాధనకు లోపభూయిష్ఠ విధంగా పారిశ్రామిక శాసనాలలో మార్పుల అవశ్యకతను గురించి ఆయన పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో అధిక స్థాయిలో వున్న నిరుద్యోగిని దృష్ట్యా పారిశ్రామికవేత్తలు కేవలం లాభార్జన దృష్టితోనే చూడరాదని శ్రీ ఖాదిల్కర్ అన్నారు.

కొన్ని బ్యాంకులలో సమ్మెవల్ల బ్యాంకింగ్ కార్యకలాపాలు దెబ్బతినకుండా మామూలు బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి "క్లీరింగ్ హౌస్" వేర్పాటు చేయాలన్న సూచనతో ఆయన ఏకీభవించారు.

పరిశ్రమలలో సమ్మెలను గురించి శ్రీ ఖాదిల్కర్ ప్రస్తావిస్తూ పారిశ్రామిక శాంతి సాధనకు వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం జోక్యం చేసుకుంటూందన్నారు. ధరలు, వేతనాలు, ఆదాయాల విధానం రూపొందించుకొనవలసిన ఆవశ్యకతను గురించి ఆయన పేర్కొన్నారు. పర్యవేక్షక సిబ్బంది అధికంగా వున్న కారణంగా ప్రభేటు రంగంలో వేతనాల బిల్లు అధికంగా వున్నదని ఆయన అన్నారు.

అధిక లాభార్జనకు చట్టా వ్యాపారం చేసే రోజులు పోయాయని శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబించాలని, లాభార్జన ఒక్కటే ప్రధాన లక్ష్యం కారాదని ఆయన అన్నారు.

—:o:—

సిజర్స్ స్కూటర్ వోర్మిపోటీలు

విజయవాడ, అక్టోబరు 24 : అఖిల భారత సిజర్సు స్కూటర్ వోర్మి పరీక్షించే ప్రాథమిక పోటీలు ఈ నెల 29న పాట్నా, బొంబాయి, ఆకోలా, బెంగుళూరు, కొచ్చిన్, గుంటూరు, అగ్రా, లక్నోలలోనూ, ఆ తరువాత నవంబర్ 11, 12 తేదీలలో కలకత్తా, తిరుసుక్కియా, అహ్మదాబాద్, మద్రాసులలోనూ మొత్తం 12 కేంద్రాలలో జరుగుతాయి.

గుంటూరులో పోటీలు 29వ తేదీ ఆదివారం ఉదయం 8—30 గంటలకు పోలీస్ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమవుతాయి. తెనాలి, మంగళగిరి, విజయవాడ, ఉయ్యూరు, మచిలీపట్నం, గుడివాడ, హనుమాన్ జంక్షన్‌ల మీదుగా పృథ్వీకారంలో 237 కిలోమీటర్లు స్కూటర్లు ప్రయాణం చేస్తాయి. ఈ పోటీలు ఆ రోజు మధ్యాహ్నం పి. డబ్ల్యు. డి. (గ్రౌండ్స్)(బందరురోడ్డు విజయవాడ)నమీపాన విజయవాడ సర్వీస్‌స్టేషన్ (కాల్టెక్స్ పెట్రోల్ పంపు) వద్ద ముగుస్తాయి. ఆంధ్రప్రదేశ్ అంతటి నుంచి 60 మంది ఈ పోటీలో పాల్గొంటున్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి రు 800, రెండవ స్థానంలో వచ్చిన వారికి 400 బహుమతి ఇవ్వబడతాయి. ఇవిగాక మెరిట్ అవార్డ్‌గా తలా రు. 50లు ఇవ్వబడతాయి.

నవంబర్ ఆఖరు వారంలో ఫైనల్‌పోటీలు జరుగుతాయి. పోటీలో గెలుపొందిన వారికి, ద్వితీయ స్థానంలో వచ్చేవారికి బహుమతులు క్రింద మొత్తం రు 23000 ఇవ్వబడతాయి.

సిజర్సు సిగరెట్లు తయారుచేసే ఇండియా టుబాకో కంపెనీ వారు ఏటా మాదిరే ఈ పోటీలు ఏర్పాటు చేస్తున్నారు. ఇవి పందెములు వంటివిగావు. స్కూటర్ నడుపుటలో నైపుణ్యతను పరీక్షించే పోటీలు.

పాకిస్తానీ దినపత్రిక డాన్ తాత్కాలిక ముఖ్య సంపాదకుడు మజహర్ అలీ 18 వ తేదీన ప్రధానమంత్రి శ్రీమతి గాంధిని కలుసుకున్నారు

సమితి వార్షికోత్సవం: రాష్ట్రపతి సందేశం

సమితిలో బంగ్లాకు సభ్యత్వం శాశ్వత శాంతికి దోహదం

న్యూఢిల్లీ, అక్టోబరు 24: ఐక్యరాజ్య సమితిలో బంగ్లాదేశ్ చేరితే ఉపఖండంలో ఉద్రిక్తత సడలింపునకు, శాశ్వత శాంతి సుస్థిరత్వం, ప్రగతి సాధనకు ఎంతగానో దోహదం జరగగలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు పేర్కొన్నారు.

ఐక్యరాజ్యసమితి 27 వ వార్షికోత్సవ సందర్భంగా సందేశమిస్తూ, సమితిలో ప్రపంచ దేశాలన్నింటికీ సభ్యత్వం వుండాలన్న మాట్రాన్ని భారత్ ఎల్లప్పుడూ బలపరుస్తూనే వచ్చిందని క్రింటటి సమావేశంలో చైనా తన న్యాయమైన స్థానాన్ని పొందడం భారత్‌కు సంతోషం కలిగించిందని రాష్ట్రపతి అన్నారు.

విశ్వశాంతి, విశ్వసౌభ్రాతృత్వం నెలకొనాలన్నది ఎల్లప్పుడూ భారత్ మవులిక సిద్ధాంతాలలో ఒకటిగా వుంటూవస్తుందని, ఈ సిద్ధాంతాలు సాందువరచబడిన సమితి నిబంధనావళిని భారత్ నిలకడగా బలపర్చడం అందుకే ఆశ్చర్యకరం కాదని ఆయన వివరించారు.

గడచిన 27 సంవత్సరాలలో కొన్ని రాజకీయ రంగాలలోను, ఆర్థిక, సాంకేతిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలోను సమితి సాధించిన విజయాలు గణనీయమైనవని సమితి పట్ల విశ్వాసం కలిగించవని శ్రీ గిరి పేర్కొన్నారు.

సమిష్టి రంగం: ధర్ ప్రకటన

మద్రాసు, అక్టోబరు 24 : కొన్ని రంగాలలో, ప్రాంతాలలో ఉత్పత్తిని పెంచటానికి సమిష్టిరంగం అవశ్యకత వున్నదని ఆమోదించే ముందు సమిష్టిరంగం గురించి చాలా జాగ్రత్తగా ఆలోచించాలని కేంద్ర ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ డి. పి. ధర్ నేడు విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.

దేశం నిర్ణయించుకున్న సాంఘిక లక్ష్యాలు దెబ్బతినకుండా, మరికొన్ని రంగాలలో అసామాన్యతను సృష్టించకుండా ఉత్పత్తి పెంపుదలకు యీ సమిష్టిరంగం ఏర్పాటు దోహదకారి కాగలదా అని ఆలోచించాలని కూడా శ్రీ ధర్ అన్నారు.

రంజీ టాఫీ క్రికెట్:

కేరళతో ఆంధ్రజట్టు పోటీ: మహేంద్ర కుమార్ నాయకత్వం

విజయవాడ, అక్టోబరు 24 : కేరళ, మైసూరులతో పోటీ చేసే ఆంధ్ర రంజీ ట్రోఫీ క్రికెట్ జట్టుకు శ్రీ బి. మహేంద్ర కుమార్ నాయకత్వం వహిస్తారు.

ఆంధ్ర జట్టులో ఈ క్రింది వారు ఉంటారని ఆంధ్ర క్రికెట్ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు నేడిక్కడ ప్రకటించారు.

బి. మహేంద్రకుమార్ (కెప్టెన్) మెహర్ బాబా, టి. శ్రీధర్, పాల్. రామప్రసాద్, వి. ఎస్. పటేల్, డి. వి. సుబ్బారావు, జానికుసాక్, ఎస్. ప్రభాకరరాజు, కె. వి. హనుమంతరావు, జె. జె. రాజు, వి. రామమోహన్, శంకర్, రాజేంద్రప్రసాద్, ఎస్. బోస్.

అక్టోబరు 27,28, 29 తేదీలలో కేరళతోనూ, నవంబర్ 4, 5, 6 తేదీలలో మైసూరులోను ఆంధ్ర జట్టు ఆడుతుంది. కర్నూలులో పోటీలు జరుగుతాయి.

ధరల అదుపునకు చర్యలు

ప్రభుత్వానికి వినియోగదారుల విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, అక్టోబర్, 24 : ధరలను అదుపుచేయడానికి, చౌక ధరల దుకాణాలకు చాలినంతగా ఆహారధాన్యాలు సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్య గైకొనాలని, వినియోగదారుల మండలి అధ్యక్షుడు శ్రీ వి. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.

మండలి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

ఈ ఏడాది ఈ ప్రాంతంలోని భూములోల్లో ఆత్యధిక భాగంలో ఆరణ లేని అధిక రాలు బడి రకాలు పండించడం జరిగిందని, మండలి ప్రభుత్వ దృష్టికి తెచ్చింది. చౌక ధరల దుకాణాలద్వారా వినియోగదారులకు గోధుమలు కూడా సరఫరా చేయాలని మండలి కోరింది. (స్వ.వి.)

దేశ విభజనకు ముందుగానే నెహ్రూ సన్నాహం?

న్యూఢిల్లీ, అక్టోబరు 24: కాంగ్రెస్‌తోను, ముస్లింలీగ్‌తోను అధికారం బదలాయింపు గురించి సంప్రదించడానికి బ్రిటిష్ మంత్రివర్గ సంఘం 1946 మార్చి 24 న భారత్‌కు రాకముందే పాకిస్తాన్ ఏర్పాటును అంగీకరించడానికి జవహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెస్‌ను సిద్ధం చేశారా?

బ్రిటిష్ సంఘం రాకకు తొమ్మిది రోజుల ముందు నెహ్రూ తయారు చేసిన అంతర ప్రణాళిక వల్ల ఈ ప్రశ్న ఉత్పన్నమవుతున్నది.

'బ్రిటిష్ మంత్రివర్గ సంఘంతో జరగనున్న సంభాషణలపై జవహర్‌లాల్ నెహ్రూ నోట్సు'లో ఈ ప్రణాళిక ఉన్నది. ఇటీవల ప్రచురించబడిన సర్దార్ పటేల్ లేఖల మూడవ సంపుటిలో యిది ప్రచురించబడ్డాయి.

పాకిస్తాన్ ఏర్పాటు సమస్యను ఆయా పక్షాల ఆమోదంతో గాని, ఖచ్చితమైన ఒక సమస్యపై ఒక ప్రాంతపు వారి అభిప్రాయ సేకరణతో గాని పరిష్కరించాలని ఆ ప్రణాళికలో వున్నది.

ఈ 'నోట్స్' 1946 మార్చి 15 తేదీతో వున్నాయి. 1946 అక్టోబరులో ముస్లిం లీగ్ చేరిన తర్వాతతాత్కాలిక ప్రభుత్వ ప్రయోగం విఫలం కావడం, 1946 మార్చిలో పంజాబ్‌లో దవర్గవ్యాల వల్ల అరాచకస్థితి ఉత్పన్నమయ్యే ప్రమాదం ఏర్పడడం జరిగిన తర్వాతనే పాకిస్తాన్ ఏర్పాటు అనివార్యమని కాంగ్రెస్ తలఒగ్గిందని సమకాలీన కాంగ్రెస్ నాయకులు చెప్పేది వాస్తవం కాదన్న అభిప్రాయం ఈ తేదీ వల్ల కలుగుతుంది.

పాకిస్తానీ ప్రాంతాల రక్షణ బాధ్యతను బ్రిటన్ చేతుల్లో వుంచి తమ ప్రాంతాలకు డొమినియన్ ప్రతిపత్తి నివ్వాలని ముస్లిం లీగ్ సూచించే అవకాశం వున్నదని ఈ పరిణామం కాంగ్రెస్‌కు ప్రయోజనదాయకం కాగల అవకాశం వున్నదని, లీగ్ స్థితి దీనివల్ల తప్పక బలహీన పడుతుందని నెహ్రూ ఆ నోట్స్‌లో పేర్కొన్నారు.

"జూన్ 3 ప్రణాళిక" క్రింద బెంగాల్, పంజాబ్, సింధ్, బలూచిస్తాన్ రాష్ట్రాలలోని ముస్లిం మెజారిటీ జిల్లాలు తమ శాసనసభ్యుల నిర్ణయాన్ననుసరించి పాకిస్తాన్‌లో చేరడానికి నిశ్చయించుకోగా, వాయవ్య సరిహద్దు రాష్ట్రం అస్సాంలోని సిల్హెట్ జిల్లా జనమత్యసేకరణ ద్వారా ఆ నిర్ణయానికి వచ్చాయి.

అస్సాంలో భాషావాదం పేరుతో ఫాసిస్టుశక్తుల చర్యలు

—కేంద్ర మంత్రి ఖండన

గౌహతి, అక్టోబరు 24 : అస్సాంలో బోధనాభాషవివాదంముసుగులో ఫాసిస్టుశక్తులు పనిచేస్తున్నవన్నవిషయం స్పష్టంగా కనిపిస్తున్నదని, కేంద్రం ఈ పరిస్థితిని తీవ్రంగా పరిశీలిస్తోందని కేంద్ర దేశీయాంగశాఖసహాయ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మీర్డా నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ మీర్డా ప్రదేశ్ కాంగ్రెసు భవన్‌లో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులను ఒకవర్గంవారు సవాలు చేస్తే, ప్రజాస్వామ్య నిర్వహణ కష్టమని, రాజకీయ కార్యకర్తలు ముఖ్యంగా కాంగ్రెసు వాదులు ఈ సవాలును సాహసంతో ఎదుర్కొనాలని సలహా ఇచ్చారు.

ఈ బోధనా భాషా సమస్య ముసుగులో మంత్రివర్గాన్ని పడగొట్టాలని స్వప్రయోజనపరులు కొందరు ప్రయత్నిస్తున్నారని కూడా శ్రీ మీర్డా అన్నారు.

ప్రభుత్వాన్ని బాహాటంగా విమర్శించవద్దని అధిష్ఠాన వర్గం నుంచి వచ్చిన ఆదేశాలను ఖాతరు చేయకుండా కొందరు కాంగ్రెసు వాదులు విమర్శలు చేయడం, బహిరంగ ప్రకటనలు చేయటం పట్ల శ్రీ మీర్డా విచారం వెలిబుచ్చారు. పార్టీ సమావేశాల్లో కాంగ్రెసు వాదులు ప్రభుత్వాన్ని విమర్శించవచ్చునని ఆయన అన్నారు.

కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ సిన్హా నాయకత్వాన్ని బలపరచి, అస్సాంను అభ్యుదయకరమైన సోషలిస్టు రాష్ట్రంగా రూపొందించగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రాజమండ్రి సభ సూచన

ముల్కీ రద్దు: జనాభా దామాషాపైఉద్యోగాలు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, అక్టోబరు 24: సంస్థానాలే పోయాయనీ, సంస్థానాధీశులే మామూలు పౌరులయ్యారనీ, ఇంకా అట్టి సంస్థానాధీశుడొకరు జారీ చేసిన ఫర్మానా అమలులో ఉండడం హాస్యాస్పదం గనుక కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్సు ద్వారా ఆ నిబంధన అను రద్దు చేసి జనాభా ప్రాతిపదికను ఉద్యోగాల శాతం అమలు పరచాలని ఇక్కడ మొన్న జరిగిన బహిరంగసభలో పలువురు వక్తలు ప్రకటించారు.

ముల్కీనిబంధనలు 50 వేళ్ళ క్రింద ప్రకటించిన విధముగా యిప్పటికీ అమలులో వున్నట్లే— అన్న సుప్రీం కోర్టు తీర్పు ఆంధ్ర ప్రాంతంలోని 11 జిల్లాలలో చాల ఆందోళన రేపింది. దానికి తోడు అవి తు. చ. తప్పకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అమలు పరచాలనే— తెలంగాణా ఉద్యోగ సంఘాల విజ్ఞప్తులూ, కొందరు తెలంగాణా నాయకుల ప్రకటనలూ మరింతగా ఆందోళన రెచ్చగొట్టాయి. భాషా ప్రయుక్త రాష్ట్రాల దేశంలో ఏర్పడినా— ఆ నాటి సంస్థానాల లోని కొన్ని కొన్ని భాగాలు వాటిలో చేర్చబడినా— ఏ మరొక రాష్ట్రంలోనూ లేని బెడద మనకే వచ్చి పడింది. రెండు వంతుల జనాభా వున్న ప్రాంతం పౌరులు— రాష్ట్రంలో రెండవ తరగతి పౌరులుగా హీనస్థితిలోకి తరుమబడ్డారనే ఆవేదన, యిక్కడ ప్రకాశం విగ్రహం వద్ద— శ్రీ చేమకూర శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన పౌరసభలో — శ్రీ కొవ్వాడి లింగరాజు, శ్రీ యామన వెంకటస్వామి ప్రభృతి వక్తలు పలువురు వ్యక్తం చేశారు.

చేయడానికి ప్రభుత్వం చర్య గైకొనాలని, వినియోగదారుల మండలి అధ్యక్షుడు శ్రీ వి. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మన్నూన్ వెండర్లు కావలెను.

ఊరు		జిల్లా
హుజూరాబాద్	—	వరంగల్
నర్సంపేట	—	"
కేసముద్రం	—	"
కూచివూడి	—	కృష్ణా

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఆరోగ్యంగా వుండేందుకు మార్గదర్శకులు డా. రాయ్ Govt. Regd. సెక్స్ స్పెషలిస్టు (గుప్త రోగ చికిత్సా నిపుణులు) సంప్రదించువేళలు: ఉ.8—1, సా.4—9.30 రాయ్ మెడికల్ హాల్ ఆలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ—3 ఫోన్ : 74658

* నేడే ప్రారంభము *

విజయవాడ శివాలయం వీధిలో

మా రెండవ 'షో రూమ్'ను

నేటినుంచి ప్రారంభించుచున్నామని తెలియచేయుటకు మిక్కిలి సంతోషించుచున్నాము. మా కాతాదార్లు, శ్రేయోభిలాషులు తమకు కావలసిన మా "రాజా బ్రాండ్" బంగారు కవరింగు అభరణములకు మా నూతన బ్రాంచీకి విచ్చేయవలసిందిగా కోరుచున్నాము.

రాజా గోల్డ్ కవరింగు వర్క్సు (రిజిస్టర్డు)

హెడ్డాఫీసు: మచిలీపట్నం.

సేల్సు బ్రాంచీలు:

* బీపెంటు రోడ్, విజయవాడ—2 * మెయిన్ బజారు, ఏలూరు * చిక్కడపల్లి, హైదరాబాదు—20.

845 క్వింటాల్స్ బియ్యం, 566 బస్తాల ఎరువుల స్వాధీనం

నిఘావిభాగం దాడులు : 10 మంది అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 24: పౌరసరఫరా శాఖలోని నిఘా విభాగం వారు గత వారాంతంలో చేసిన దాడులలో 845 క్వింటాల్స్ బియ్యం, 556 బస్తాల ఎరువులను స్వాధీనం చేసికొన్నారు.

ఈ దాడులలో పది మంది వ్యాపారులను అరెస్టు చేసినట్లు నిఘా విభాగం పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథరావు చెప్పారు. వారిపై కేసులను నమోదు చేశారు. అత్యధికర వస్తువుల శాసనం క్రింద ఆస్తులను ఖుక్కపరచుకొనడానికి చర్యలు తీసుకుంటున్నారు.

మెదక్ జిల్లాలోని జహీరాబాద్‌లో గత శుక్రవారం నాడు జరిపిన దాడిలో ఒక చౌక దుకాణదారు రాజగిర్ పంచయ్య ఆయన కుమారుడు ఒక బస్తా పంచదారను తమ ప్రయివేట్ దుకాణానికి తీసుకు వెడుతుండగా పట్టుకున్నారు. చౌకదుకాణాన్ని తనిఖీ చేయగా పట్టాలు సరిగా లేవనీ, బిల్లులను ఇవ్వడం లేదనీ తేలింది. చౌకదుకాణం నుంచి 38 క్వింటాల్స్ మునక బియ్యం, 15 క్వింటాల్స్ గోధుమ, 5 క్వింటాల్స్ చక్కెర స్వాధీనం చేసికొన్నారు. వర్తకుని పై కేసు నమోదు చేశారు.

గుంటూరులో వర్తకుని అరెస్టు

గుంటూరులో గత శనివారం నాడు జరిపిన మరో దాడిలో గుంటుపల్లి సాంబయ్య అనే వర్తకుని అరెస్టు చేశారు. బురద, ఉప్పు కలిపి ఎరువులను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నందుకు ఈయనను అరెస్టు చేశారు. ఆయన లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తున్నాడు. 128 బస్తాల ఎరువులను, రవాణా చేస్తున్న ఒక లారీని పట్టుకున్నారు.

అనకాపల్లిలో 438 బస్తాల ఎరువులు

అనకాపల్లిలో శుక్రవారం నాడు జరిపిన దాడిలో 438 బస్తాల ఎరువులను స్వాధీనం చేసికొని దుకాణం మేనేజర్ శ్రీ సక్కిన అప్పారావును అరెస్టు చేశారు.

విశాఖ జిల్లాలో మర్రిపాలెంలో సరకు నిల్వ రిజిస్టర్లను, బిల్లులను వ్రాయనందుకు దొంగ పట్టాలను వ్రాస్తున్నందుకు ధరలతో నిల్వ ఉన్న సరకును బోర్డు పై తెలియజేయనందుకు, ఆహార ధాన్యాల వర్తకుడు దీరెడ్డి పరశోలును అరెస్టు చేసి, 403 క్వింటాల్స్ బియ్యం స్వాధీనం చేసికొన్నారు.

రాజమండ్రిలోను, చిత్తూరు జిల్లాలో మదనపల్లిలోను, ఖమ్మం జిల్లాలోవినల్కొండ పల్లిలోను, మెదక్ జిల్లాలోని జహీరాబాద్‌లోను జరిపిన దాడులలో 400 క్వింటాల్స్‌కు పైగా బియ్యం పట్టుకున్నారు.

—:o:—

కృష్ణా అగ్రికల్చరల్ అసిస్టెంట్ల సంఘం

విజయవాడ, అక్టోబరు 24 : కృష్ణా జిల్లా అగ్రికల్చరల్ అసిస్టెంట్ల సంఘ సమావేశం ఈ నెల 18వ తేదీన విజయవాడలో జరిగింది. ఈ దిగువ వారు కార్యనిర్వాహక వర్గంగా ఎన్నికైనారు:

అధ్యక్షులు : శ్రీ జి. రాజారావు, ఉపాధ్యక్షులు : టి. పూర్ణచంద్రరావు, కార్యదర్శులు : బి. బి. కె. కవిప్రసాద్, సి. సుబ్బరాజు, కోశాధికారి : వై. మాధవరావు.

ట్యూడర్ టైగర్ ఏ సమయంలో నైనా గర్జించ వచ్చును పట్టణంలో!

ఆశ్చర్యమైన సరిక్రొత్త టైమ్-పీస్ మీకు సమర్పించబడినది ఉచితం

TUDOR

VISION 731 R

నేడే మీ సమీపంలో నున్న ట్యూడర్ డీలరును సంప్రదించండి.

మీరు బహుమతి పొందాలంటే చేయవలసినది ఇది.

ట్యూడర్ టైగర్ వ్యాను మీ పట్టణాన్ని ఎప్పుడైనా అక్టోబర్/నవంబర్ '72లో దర్శించ వచ్చును. మీ పట్టణంలో అనేక గృహాలు దర్శిస్తుంది.

ట్యూడర్ టైగర్‌ను కలుసుకొనుటలో మీ అదృష్టవంతులు కావచ్చును. మీరు చేయవలసినది, టైగర్ మిమ్ములను దర్శించడానికి వచ్చినప్పుడు 4 టైగర్ సెల్స్ కొని ఇంటిలో ఉంచుకొనడం.

మీరు 4 ట్యూడర్ సెల్స్ కొన్నట్లయిన మీకు ఒక ఉచిత — బహుమతి, క్రొత్త ఆకర్షణీయమైన వెస్టర్న్ టైమ్-పీస్ లభిస్తుంది.

ట్యూడర్

టైగర్ శక్తితో ప్యాక్ చేయబడినది.

TUDOR PACKED WITH TIGER POWER 354

ఈ అవరు ఆంధ్ర రాష్ట్రమునకు మాత్రమే పరిమితము